జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 15 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 323 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.26, సూర్యాస్తమయం 6.29, చంద్రోదయం చంద్రాస్తమయం 4.16-4.43 బహుళ ద్వాదశి సా. 2.00 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 12.22 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 4.35 వరకు తదుపరి ధృతి కృతిక సా.4.11 వరకు తదుపరి వణజీ రా.2.00 వరకు తదుపరి శకుని

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# "సర్" ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రక్రియ సాగేలా చూడాలి

ఉప్పల్ నియోజకవర్గంలో సర్ పై " బి ఎల్ ఏ " లకు అవగాహన సదస్సు

హాజరైన ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ,

ఉప్పల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఇందిర శోభన్, నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జూన్ 14,( ప్రజాజ్యోతి ):**
ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియపై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని పలువురు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఓటరు జాబితాల సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమన్నారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని బి ఎల్ ఏ లకు సర్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఉప్పల్ భగాయత్ లోని శ్రీ రస్తు ఫంక్షన్ హాల్ లో పరమేశ్వర్ రెడ్డి జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఇందిర శోభన్ గారు తదితరులు పాల్గొని మాట్లాడారు. సర్ ప్రక్రియ అమలులో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పూర్తి పారదర్శకత పాటించాలని అన్నారు. - మిగతా6లో

# జూబ్లీ గార్డెన్ కాలనీలో ఔట్ లెట్ సమస్యను పరిశీలించిన పిఎసి చైర్మన్ గాంధీ






**శేరిలింగంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి):**
మాదాపూర్ డివిజన్ పరిధిలోని జూబ్లీ గార్డెన్ కాలనీలో నెలకొన్న ఔట్ లెట్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... జూబ్లీ గార్డెన్ కాలనీ యొక్క ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన, కుంచించుకోపోవడం వలన కాలనీ లో మురుగు సమస్య తీవ్రమైనది అని, ఔట్ లెట్ ను సరి చేసి డ్రైనేజి సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని,కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.వర్షాకాలంలో కాలనీ ముంపుకు - మిగతా2లో

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించిన కూచిపూడి నృత్యం





**ఉప్పల్,జూన్ 14,( ప్రజా జ్యోతి )** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శర్వాని ప్రియా శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. శుద్ధ బ్రహ్మ, ఒకపరి కొకపరి, జనుత శబ్దం, వెడెలెరా వయ్యారులు, పుష్పాంజలి,మహేశ్వరి మహంకాళి నృత్య రూపకం ఎంతగానో అలరించింది. దేవంశీ, అన్విక, మాన్విత, సాన్విత, శ్రీ చైత్ర, దివ్య, శ్రీ సంజన, సహస్రిత, సాన్విత, నవ్య శ్రీ, శాన్విక, బహులీక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు కాపాడుకోవటమే లక్ష్యం

కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు...

ఎస్ఐఆర్ పట్ల క్షేత్రస్థాయిలో సమన్వయంతో సాగాలని సూచన...

బొంగ్లూర్ లో నియోజకవర్గ కాంగ్రెస్ బీఎల్ఏలకు శిక్షణా కార్యక్రమం...

హాజరైన ఎంపీ చామల, పీసీసీ ట్రైనింగ్ కమిటీ ఛైర్మన్ రామ్మోహన్ రెడ్డి...



**ఇబ్రహీంపట్నం జూన్ 14 ప్రజాజ్యోతి:**
రాష్ట్రంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) వేళ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరి ఓటునూ కాపాడుకోవటమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ కు శిక్షణా కార్యక్రమాన్ని బొంగ్లూర్ గేటు వద్ద ప్రమిదా గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పీసీసీ ట్రైనింగ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. - మిగతా2లో

# బకాయిలు చెల్లించాకే 'క్యాష్ డిస్కౌంట్' అమలు చేయాలి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం పరిశ్రమ సంఘాల లేఖ

**హైదరాబాద్, జూన్ 14 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం ముందుగా రూ.3,725.73 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లించిన తర్వాతే ముందస్తు చెల్లింపు రాయితీ(క్యాష్ డిస్కౌంట్) విధానాన్ని అమలు చేయాలని మద్యం పరిశ్రమ సంఘాలు కోరాయి. బ్రేవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బి.ఎ.ఐ), ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఐ.ఎస్.డబ్ల్యూ.ఎ.ఐ), కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బేవరేజ్ కంపెనీస్(సి.ఎ.బి.సి) సంయుక్తంగా తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు ఐ.ఎస్.డబ్ల్యూ.ఎ.ఐ సీఈఓ సంజిత్ పధి, సి.ఎ.బి.సి డైరెక్టర్ జనరల్ అనంత్ అయ్యర్, బీఏఐ డైరెక్టర్ జనరల్ వినోద్ గిరి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త విధానం ప్రకారం తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిజిబిసిఎల్)కు సరఫరా చేసిన ఉత్పత్తుల బిల్లులను 15 రోజుల తర్వాత 2 శాతం నుంచి 2.75 శాతం వరకు క్యాష్ డిస్కౌంట్ మినహాయించి చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే 2025 డిసెంబర్ నుంచి 2026 ఏప్రిల్ వరకు ఉన్న రూ.3,725.73 కోట్ల బకాయిలు ఇంకా చెల్లించకుండా తాజా సరఫరాలపై ముందస్తు చెల్లింపు రాయితీని అమలు చేయడం వాణిజ్య, అకౌంటింగ్ ప్రమాణాలకు విరుద్ధమని అభిప్రాయపడ్డారు. చెల్లింపులను కాలక్రమానుసారం విడుదల చేసి పెండింగ్ బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చెట్ల తొలగింపుతో 24 గంటలు విద్యుత్, ఇంటర్నెట్ సేవలు నిలిచివేత





### మున్సిపల్ సిబ్బంది చర్యలపై స్థానికుల ఆగ్రహం
### అనుమతి లేకుండా చెట్లు పీకివేశారని ఆరోపణలు

**మొయినాబాద్, జూన్ 14 (ప్రజా జ్యోతి)** భారీ వర్షాలు, గాలిదుమారంతో చెట్టు కొమ్మ విరిగి విద్యుత్ తీగలపై పడిన ఘటన అనంతరం చేపట్టిన చెట్ల తొలగింపు చర్యలు సురంగల్ గ్రామంలో వివాదానికి దారితీశాయి. హనుమాన్ దేవాలయం సమీపంలో వేపచెట్టు కొమ్మ విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ సిబ్బంది జేసీబీ సహాయంతో చెట్ల కొమ్మలను తొలగించే క్రమంలో విద్యుత్ తీగలు, ఇంటర్నెట్ కేబుళ్లు తెగిపోయాయని స్థానికులు ఆరోపించారు. దీంతో సురంగల్ గ్రామంలోని 14వ వార్డులో దాదాపు 24 గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ లేకపోవడంతో ప్రజలు ఉక్కపోత వాతావరణంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంటర్నెట్ సేవలు కూడా నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులకు గురయ్యారు. విద్యుత్ పునరుద్ధరణలో జరిగిన జాప్యంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానికుల కథనం ప్రకారం, ప్రమాదకరంగా ఉన్న కొమ్మలను మాత్రమే తొలగించాల్సిన చోట వేప, కానుగ చెట్లను వేర్లతో సహా పీకివేయడం జరిగిందని తెలిపారు. దీంతో పర్యావరణానికి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి యజమాని నిర్దుల ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఇరవై ఏళ్లుగా ప్రేమగా పెంచుకున్న చెట్లను తన అనుమతి లేకుండా తొలగించడం బాధాకరమన్నారు. చెట్లు ప్రజలకు నీడతో పాటు ప్రాణవాయువును అందిస్తాయని, కొమ్మలు తొలగించడం వరకు సమంజసమే గానీ చెట్లనే పీకివేయడం సరికాదన్నారు. ఈ ఘటనపై స్పందించిన మొయినాబాద్ విద్యుత్ శాఖ ఏఈ హామునాయక్, విద్యుత్ శాఖ సాధారణంగా తీగలకు అడ్డంగా ఉన్న కొమ్మలను మాత్రమే తొలగిస్తుందని తెలిపారు. జేసీబీలతో చెట్లను వేర్లతో సహా తొలగించడం విద్యుత్ శాఖ విధానం కాదని స్పష్టం చేశారు. చివరికి మున్సిపల్, విద్యుత్ శాఖల సమన్వయంతో 24 గంటల తర్వాత విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడగా, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## విశ్వకర్మలకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలి: దరువు అంజన్న

### ఎమ్మెల్యే వివేకానంద కు అభ్యర్థన.





**కుత్బుల్లాపూర్ జూన్ 14(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొన్ని వేల సంఖ్యలో విశ్వకర్మలు జీవిస్తున్నప్పటికీను రాజకీయ పార్టీలు రాజకీయం చేస్తూ వీళ్ళ ఓట్లను దండుకుంటున్నారే తప్ప వీరికి సరైన సౌకర్యాలు కల్పించట్లేదని కనీసం ఒక కమిటీ హాల్ కూడా నిర్మించలేదని తెలంగాణ ప్రభుత్వ టూరిజం మరియు సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న అన్నారు. సూరారం,విశ్వకర్మ కాలనీలో జరిగిన శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ద్వితీయ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు. గత రెండు సంవత్సరాల కింద ఎమ్మెల్యే వివేకానంద జగద్గిరి గుట్టలో విశ్వకర్మలకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని శపతం చేశారని, అదే విధంగా కైసర్ నగర్ ప్రాంతంలో విశ్వకర్మ జాతీయులకు స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారని కానీ ఆ మాటను ఇప్పటికీ నిలబెట్టుకోలేదని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే విశ్వకర్మలను చిన్నచూపు చూడకుండా వారికి స్థలాన్ని కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించి విశ్వకర్మల ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సేవా సంఘం అధ్యక్షులు పొలిగారం కృష్ణమాచారి, ప్రెసిడెంట్ కమ్మరి లక్ష్మణాచారి మరియు ఎస్ ఆర్ నాయక్ నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఆలూరి శేషాచారి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు కాపాడుకోవటమే లక్ష్యం....



-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియతో కాంగ్రెస్ ఓట్లు పెద్ద ఎత్తున తొలగించబడినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తే... పార్టీకి నష్టం చేకూర్చే ప్రమాదం ఉందని చెప్పారు. బీఎల్ఓలతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో సాగుతూ.... ఒక్క ఓటు కూడా వృథా అవ్వకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంటుందని చెప్పారు. అనంతరం, ఎంపీ చామల మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీపై జరిగే కుట్రలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందన్నారు. ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను సేకరించే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా యాక్టివ్‌గా ఉండి, ప్రతి ఇంటినీ సందర్శించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రైనింగ్ కమిటీ ఛైర్మన్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... ఓటరు జాబితా ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో బీఎల్ఏల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. ఎలాంటి పొరపాటు గమనించినా వెంటనే గుర్తించాలని చెప్పారు. అభ్యంతరాలపై అప్పీల్ కు వెళ్లే అవకాశం ఉన్నందున, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. నియోజకవర్గ బీఎల్ఓల శిక్షకుడు చైతన్య కృష్ణారెడ్డి... ఓటరు జాబితా పరిశీలన, సవరణల ప్రక్రియ, ఇంటింటికి నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ప్రజలతో సమన్వయం వంటి అంశాలపై వివరంగా సూచనలు అందజేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్స్, పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## "సర్" ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

నిజమైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగించబడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటర్లకు సైతం అవసరమైన అవగాహన కల్పించి, ప్రక్రియను సజావుగా సాగేలా చూడాలన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి బయటపడకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితాలు అవసరమని, ఎన్నికల సంఘం చేపడుతున్న ా×= ప్రక్రియ ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బి యల్ ఏ లు,ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా కార్యవర్గ సభ్యులు,పాల్గొన్నారు

## జూబ్లీ గార్డెన్ కాలనీలో ఔట్ లెట్ సమస్యను పరిశీలించిన పిఎసి చైర్మన్ గాంధీ

-మొదటిపేజీ తరువాయి

గురి కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,వరద నీరు సాఫీగా సాగేలా చూడలని, ముంపు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని,దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, డ్రైనేజి మ్యాన్ హోల్ ల ను మరమ్మత్తులను చేపట్టి ఇబ్బంది లేకుండా చూడలని, మళ్లీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,ఎయిర్ టెక్ మిషన్ ద్వారా ప్రతి మ్యాన్ హోల్ లో చెత్త చెదారం లేకుండా పూడిక తీసి,నీటి ప్రవాహం సాఫీగా సాగేల చూడలని,అవసరమున్న చోట మ్యాన్ హోల్స్ ను మరమ్మత్తులు చెపట్టి అందుబాటులో కి తీసుకోవాలని అధికారులకు పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.కాలనీ వాసులకు ప్రశాంతమైన,ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని,ఏ చిన్న సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానాని, ప్రతి కాలనీ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామి నియోజకవర్గం గా తీర్చిదిద్దుతామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,జంగయ్య యాదవ్, రాంచందర్,వర్క్ ఇన్స్పెక్టర్ చారి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



**ఉప్పల్, జూన్ 14,( ప్రజా జ్యోతి ):** ఆదివారం రామంతాపూర్, బాలకృష్ణ నగర్ లో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న భవన నిర్మాణ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెకు ప్రజానాయకుడు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ చీఋా ప్రభాకర్ పూర్తి మద్దతు ప్రకటించి, కార్మికులకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తీరేదాకా మేము వారికి వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు నేను ఉప్పల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా నిర్వహించిన తాపీ మేస్త్రీల శిక్షణ శిబిరలతో ఎంతో మందికి సర్టిఫికెట్స్ ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని, అదేవిధంగా బి ఎం ఎస్ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డ్స్ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య ఈశ్రమ్ కార్డు లను మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. మేస్త్రి కార్మిక సంఘం అధ్యక్షులు స్కేమ్ జగన్ కార్మికులు తమ పోరాటానికి మద్దతుగా నిలిచిన ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, బీజేపీ నాయకులు తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్, మహేశ్వర్ రెడ్డి, ఇలిటం నర్సింహా రెడ్డి, పడిగం నాగేష్, నేరేడు రమేష్, పబ్బాల రామకృష్ణ తదితరులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

## అనురాగ్ యూనివర్సిటీలో ఎంబీఏ-బీఎఫ్ఎస్ఐ కోర్సు ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 14 (ప్రజా జ్యోతి) :** అనురాగ్ యూనివర్సిటీ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బిఎఫ్ఎస్ఐ) రంగంలో కొత్త ఎంబీఏ-బీఎఫ్ఎస్ఐ కోర్సును ప్రకటించింది. ఈ కోర్సు అమలుకు కేపీఎంజీ ఇన్ ఇండియా సాంకేతిక సహకారం అందించనుందని అనురాగ్ యూనివర్సిటీ స్ట్రాటజీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, అనురాగ్ పల్లా, కేపీఎంజీ ఇండియా ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ పార్ట్‌నర్ అండ్ నేషనల్ హెడ్, నారాయణన్ రామస్వామి తెలిపారు. వారు మాట్లాడుతూ రెండేళ్ల ఫుల్‌టైమ్ కోర్సు తొలి బ్యాచ్‌ను హైదరాబాద్ క్యాంపస్‌లో 30 మంది విద్యార్థులతో 2026 ఆగస్టులో ప్రారంభించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుండగా, జూలై తొలి వారంలో గడువు ముగియనుందని పేర్కొన్నారు. బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఫైనాన్షియల్ అనాలిసిస్, రిస్క్ అండ్ కాంప్లయన్స్, వెల్త్ మేనేజ్‌మెంట్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ వంటి అంశాలతో పాటు ఇండస్ట్రీ కేస్ స్టడీస్, అప్లైడ్ లెర్నింగ్ మాడ్యూల్స్, క్యాప్‌స్టోన్ ప్రాజెక్టులు కోర్సులో భాగంగా ఉంటాయని తెలిపారు.

# 46 వ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ , కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 14(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మల్లంపేట్ పోచమ్మ ఆలయం దగర నిర్వహించిన 46వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, మల్లంపేట్ కాలనీ వాసులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి గణేష్,పద్మారావు, మనోజ్ రెడ్డి, రేవంత్ రెడ్డి, గురవారెడ్డి, హరి, శ్రీనిధి, వాణి, మల్లంపేట్ కాలనీ వాసులు పాల్గొన్నారు

# ఫార్మా ఫ్యూచర్ సిటీల పేరుతో.భూముల స్వాధీనం ఆపాలి

**సిపి(ఐ)ఎం పార్టీ గ్రామ కార్యదర్శి మడ్డి సురేష్**



**యాచారం, జూన్ 14 (ప్రజాజ్యోతి):** ఫ్యూచర్ సిటీ, ఫార్మసిటీ పేరుతో రైతుల భూముల స్వాధీనం ఆపాలని హై కోర్టు ఆర్డర్ ను అమలు చేయాలని సిపి(ఐ)ఎం పార్టీ కురుమిద్ద గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులు మడ్డి సురేష్ చెప్పారు. ఆయన ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. ఫార్మసిటీ పేరుతో రైతులకు పూర్తి పరిహారం చెల్లించకుండా ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకోవడం తీవ్ర అన్యాయమన్నారు. రైతుల జీవనాధారమైన భూములను బలవంతంగా లాక్కోవడం తగదని అన్నారు. ప్రభుత్వం వెంటనే కోర్టు ఆదేశాలను అమలు చేసి రైతులకు పూర్తి న్యాయం చేయాలని రైతుల హక్కులను కాలరాస్తూ భూములు స్వాధీనం చేసుకోవడం ఆపాలన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఐ(ఎం) పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందన్నారు.

# వైకుంఠధామాన్ని సందర్శించి సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన తుంగతుర్తి రవి






**ఉప్పల్, జూన్ 14,(ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్,10 వ డివిజన్ పీర్జాదిగూడలో ఉన్న వైకుం ఠధామాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి నాయకుల తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా వైకుంఠధామంలో ఉన్న మౌలిక సదుపాయాలు, పరి శుభ్రత, నిర్వహణ తదితర అంశాలను పరిశీలిం చారు. అక్కడ నెలకొన్న సమస్యలను గుర్తించి సంబం ధిత అధికారులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచాలని అధికారుల ను కోరారు.వైకుంఠ ధామంలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ మజర్,పంగ రాజు, సంతోష్ రెడ్డి, నాగార్జున, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మహా ఆది జాంబవ దేవాలయం కమిటీ అధ్యక్షులుగా ఎర్ర యాకన్న





**కుత్బుల్లాపూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి)** జగద్గిరిగుట్ట మహా ఆది జాంబవ దేవాలయ కమిటీ వ్యవస్థాపకులు ఏసురత్నం, ఎర్ర సైదులు ఆధ్వర్యంలో అధ్యక్షులుగా ఎర్ర యాకన్నా, ఉపాధ్యక్షులుగా వల్లూరి బాబు, డి.రాములు, వర్కింగ్ అధ్యక్షులుగా అల్వాల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా చిప్పలపల్లి బాబురావు, కోశాధికారిగా వెంకటేష్, సలహాదారులుగా ఉమా మహేష్, డప్పు రామస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి జగద్గిరిగుట్ట డివిజన్ లోని మహా ఆది జాంబవ దేవాలయం కమిటీ అధ్యక్షులు ఎర్ర యాకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహా ఆదిజాంబవ కమిటీ అధ్యక్షులు ఎర్ర యాకన్న మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి కొరకు సహాయ శక్తులుగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్తిస్థాయి కమిటీ ఉపాధ్యక్షులుగా ముఖేష్, రామకృష్ణ, డి రాములు, సహాయ కార్యదర్శులుగా శోభన్ బాబు, తంతాలపల్లి ప్రవీణ్, డి బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉపేందర్, జాయింట్ సెక్రటరీలుగా పోతరాజు సోమన్న, రాజు, ఎర్ర అయిపతి, ప్రజా సంబంధాల అధికారిగా దౌపాటి రమేష్ సభ్యులుగా చెవిటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

- విద్యాహక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్ కుమార్



**చేవెళ్ల జూన్ 14(ప్రజా జ్యోతి):** ప్రైవేట్ పాఠశాలల్లో పేద, బలహీన వర్గాల విద్యార్థులకు కల్పించాల్సిన 25 శాతం రిజర్వేషన్ అమలుకు నోచుకోవడం లేదని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రిజర్వేషన్ ప్రభుత్వ కరుణ కాదని.. పేద విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని స్పష్టం చేశారు.సోమవారం నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద, బలహీన వర్గాల పిల్లలకు కేటాయించాల్సి ఉందన్నారు. అయితే అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలను తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. “నాణ్యమైన విద్య పేదలకు అందకుండా అడ్డుకుంటున్నారు” అని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ ఈ నిబంధన సక్రమంగా అమలు కావడం లేదని, విద్యాశాఖ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పేద పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచైనా 25 శాతం రిజర్వేషన్ పక్కాగా అమలయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

# వర్షం దెబ్బకు వంతెన గల్లంతు.. గంటల్లోనే పునర్నిర్మాణం

**రేగడి ఘనాపూర్‌లో సర్పంచ్ తిప్పని మాధవి రామ్ రెడ్డి తక్షణ స్పందన**






**చేవెళ్ల జూన్ 14(ప్రజా జ్యోతి):** రేగడి ఘనాపూర్ గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి ఘనాపూర్ నుంచి చన్నవెల్లి ఓడెరి బస్తీకి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న వంతెన కొట్టుకుపోయింది. దీంతో గ్రామస్తుల రాకపోకలకు అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ తిప్పని మాధవి రామ్ రెడ్డి స్పందించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఉదయం 9 గంటలకల్లా కొట్టుకుపోయిన వంతెనను పునర్నిర్మించి ప్రజల రాకపోకలకు మార్గం సుగమం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుగ్గా వ్యవహరిస్తున్న సర్పంచ్ తక్షణ స్పందనపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వర్షంతో ఏర్పడిన ఇబ్బందిని ఆలస్యం చేయకుండా పరిష్కరించడంపై అభినందనలు తెలిపారు.

# జూన్19న ‘శ్రీ పంచ వారాహి పూజ యాగ మహోత్సవం



**ఖైరతాబాద్,జూన్14(ప్రజాజ్యోతి) :** దేవి కలెక్టివ్, విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో (ఈ నెల) జూన్19న, సాయంత్రం 5 గంటల నుండి హైదరాబాద్, ఖైరతాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో అత్యంత వైభవంగా శ్రీ పంచ వారాహి పూజ యాగ మహోత్సవం నిర్వహించనున్నారని నిర్వాహకులు తెలిపారు. శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం పీఠాధిపతి శ్రీ ఉమామహేశ్వర పండిట్ పర్యవేక్షణలో, పవిత్రమైన పంచమి తిథి నాడు ఈ అరుదైన ఆధ్యాత్మిక కార్యక్రమం జరగనుందని తెలిపారు. తెలంగాణతో పాటు ప్రపంచవ్యాప్తంగా శాంతి, రక్షణ, మరియు శ్రేయస్సును కాంక్షిస్తూ శ్రీ పంచ వారాహి అమ్మవారి దివ్య ఆశీస్సుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ వ్యవస్థాపకుడు చైర్మన్ ఆనంద్ పాలాబట్ల మాట్లాడుతూ రాష్ట్ర పురోగతికి సామూహిక ప్రార్థనల ప్రాముఖ్యతను వివరించారు. దేశంలోని మహిళల సంక్షేమం, సాధికారత, మరియు భద్రతకు ఈ పవిత్ర కార్యక్రమాన్ని అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. దేవి కలెక్టివ్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నీలిమ వేముల మాట్లాడుతూ ఈ మహోత్సవం కేవలం ఆధ్యాత్మిక ఆరాధన మాత్రమే కాదని, స్త్రీ శక్తిని జాగృతం చేయడానికి, పరస్పర సహకారం ద్వారా మహిళల ప్రతిభను పెంపొందించడానికి, తద్వారా బలమైన కుటుంబాలు మరియు కరుణతో కూడిన సమాజాన్ని నిర్మించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణలోనే అతిపెద్ద శ్రీ వారాహి దేవి ఆరాధన కార్యక్రమాలలో ఒకటిగా నిలవనున్న ఈ చారిత్రాత్మక ఆధ్యాత్మిక వేడుకలో భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# బోయినపల్లిలో టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

**పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి : నాయకులు**



**బోయినపల్లి, జూన్ 14 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 1వ వార్డు బోయినపల్లి చౌరస్తాలో ఆదివారం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకురాలు స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జిలు కెల్లేటి శ్రీనివాస్, పొన్నాల బాబు, శివ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ప్రవీణ్, నేత బండి ఆకాశ్, సందీప్ యాదవ్, వినోద్, మనోజ్ యాదవ్, హరీష్ యాదవ్, ఆశిష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ ఎంక్లేవ్ నూతన అధ్యక్షుడిగా వేణు గోపాల్ రెడ్డి

**బాలాజీ ఎన్క్లేవ్ నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షుడి గా వేణుగోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఓంకార్ సింగ్**



**ఉప్పల్, జూన్ 14,(ప్రజా జ్యోతి):** బీరప్ప గడ్డ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ లో ఆదివారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల లో నూతన అధ్యక్షునిగా వేణుగోపాల్ రెడ్డి ని అదేవిధంగా ప్రధాన కార్యదర్శి గా ఓంకార్ సింగ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఓంకార్ సింగ్ మర్యాదపూర్వకంగా వారి కమిటీ సభ్యులతో కలిసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బాలాజీ ఎన్క్లేవ్ అభివృద్ధి కోరుతూ వారిని కలవడం జరిగింది.బాలాజీ ఎన్క్లేవ్ వేణుగోపాల్ రెడ్డి వారి కమిటీ కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులుగా సిహెచ్ ప్రవీణ్ రావు జాయింట్ సెక్రటరీగా సిద్దేశ్వర ట్రెజరర్ గా పీజీ వెంకటేశ్వర ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా శరభయ్య, డి శంకర్ శ్రీనివాస చారి గౌతమ్ సాయికుమార్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు

# ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఎల్‌ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన అందజేత



**కుత్బుల్లాపూర్ జూన్ 14(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 290 డివిజన్ ( సుభాష్ నగర్) ఎస్ ఆర్ నాయక్ నగర్ కి చెందిన వేంకట మని కుమార్ అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంగా వారికి మూడు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి కాపీ నీ వారి కుటుంబ సభ్యులకు స్థానిక మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అనీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో డిసిసి సెక్రెటరీ, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, ప్రభాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సాంబశివరావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తాం

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ జూన్ 14(ప్రజా జ్యోతి)** సిఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి ప్రగతి నగర్ లోని జిపిఆర్ లేఔట్ కాలనీవాసులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతులను కల్పించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వై.ఎస్, కాలనీవాసులు రమణారెడ్డి, శ్యామ్ సింగ్, శివ నాగరాజు, వెంకట దుర్గాప్రసాద్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డేగల సతీష్ బాబు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**శాలువాతో సత్కరించిన కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డేగల సతీష్ బాబు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా, లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి దంపతులు ఇలాగే ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో వివాహ వార్షికోత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు

# నూతన ఉప సర్పంచుల గౌరవ అధ్యక్షురాలుగా గోనెల అండాలు రాజు

కొత్త కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు



**కొత్తూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి)** ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి పాటుపడతానని ఉప సర్పంచుల గౌరవ అధ్యక్షురాలు గోనెల అండాలు రాజు అన్నారు.ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పాపి రస్ పోర్ట్ రిసార్ట్ లో మండల ఉపసర్పంచ్ ల కొత్త కార్యవర్గాన్ని ఫరూక్ నగర్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముక్కు పోగుల ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం సభ్యుడు మల్కయ్య గారి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప సర్పంచుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన గౌరవ అధ్యక్షురాలుగా గోనెల అండాలు రాజు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఉప సర్పంచ్‌లకు గ్రామీణాభివృద్ధి,సమస్యల పరిష్కారంలో సూచనలు, సలహాలు ఇస్తానని ఆమె తెలిపారు.తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని ఉప సర్పంచులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఫీజుల పేరుతో ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ ఆపాలి

- పుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తే చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ డిమాండ్




**చేవెళ్ల, జూన్ 13 (ప్రజా జ్యోతి):** ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ ఆరోపించారు. అధిక ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, స్టేషనరీ వస్తువులను పాఠశాలల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యను వ్యాపారంగా మార్చి ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న పాఠశాలలపై ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ ఫీజులు వసూలు చేసే, బలవంతపు విక్రయాలకు పాల్పడే పాఠశాలల గుర్తింపును పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, మాల చందు, ఉపాధ్యక్షుడు మణికంఠ, నాయకులు వినోద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి మట్ట శ్రీనివాస్ గౌడ్

కొత్తూరు మండల ఉప సర్పంచుల సంఘం నూతన కమిటీ ఏర్పాటు



**కొత్తూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండల ఉప సర్పంచుల సంఘం నూతన కమిటీని రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి మట్ట శ్రీనివాస్ గౌడ్, ఫరూక్‌నగర్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఫోరం సభ్యులు గోవర్ధన్ రెడ్డి, ఎలుగని రాములు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడిగా గోనెల అండాలు రాజు, అధ్యక్షుడిగా మీసాల ఆరోగ్యం, ఉపాధ్యక్షుడిగా సున్నాల గణేష్, ప్రధాన కార్యదర్శిగా రామావత్ శంకర్ నాయక్, కోశాధికారిగా ఈటమౌని వెంకటమ్మ, ప్రచార కార్యదర్శిగా కేతావత్ స్వప్న రాందాస్, ప్రధాన సలహాదారుగా మామిడి శాంతం రెడ్డి, కార్యనిర్వాహణ కార్యదర్శిగా పట్లవత్ హనుమంతు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నూతన కమిటీ సభ్యులకు సంఘం నాయకులు అభినందనలు తెలియజేస్తూ, ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

# గ్రామాల అభివృద్ధితో పాటు ఉప సర్పంచుల సమస్యలపై, హక్కులపై పోరాడుతా

ఉప సర్పంచుల ఉపాధ్యక్షుడు సున్నాల గణేష్

నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు

ఉప సర్పంచ్ల నూతన ఉపాధ్యక్షుడిగా సున్నాల గణేష్



**కొత్తూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధితో పాటు ఉప సర్పంచుల సమస్యలపై, హక్కులపై పోరాడుతానని ఉప సర్పంచుల ఉపాధ్యక్షుడు సున్నాల గణేష్ అన్నారు.కొత్తూరు మండల ఉప సర్పంచుల సంఘం నూతన కమిటీని రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి మట్ట శ్రీనివాస్ గౌడ్, ఫరూక్‌నగర్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఫోరం సభ్యులు గోవర్ధన్ రెడ్డి, ఎలుగని రాములు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నూతన ఉప సర్పంచుల అధ్యక్షుడిగా మీసాల ఆరోగ్యం, ఉపాధ్యక్షుడిగా సున్నాల గణేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉప సర్పంచ్ల హక్కుల సాధనకు నిర్విరామంగా పోరాటం చేస్తానని ఆయన చెప్పారు.తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని ఉప సర్పంచులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవము



**శేరిలింగంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి):** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఆదర్శ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాలునందు రక్తదాతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పివివి. ప్రసాద్ (రిటైర్డ్ డైరెక్టర్, ఆయుష్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం) విచ్చేసి అధిక పర్యాయాలు రక్తదానం చేసిన కర్మయోగులైన పుణ్య మూర్తులకు ఆత్మీయ సత్కారము (శాలువా, జ్ఞాపిక) చేసి తదనంతరం ప్రసంగిస్తూ రక్తదానం ప్రాణదానంతో సమానం. రక్తం దేహం అనే యంత్రానికి ఇంధనం వంటిది అని అన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీనాడు ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఒక ప్రత్యేక నినాదంతో నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరం నినాదం మానవత్వపు ఒక చుక్క రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండిబిఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం స్వచ్ఛంద రక్తదానం పట్ల ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి రక్తదానం చేసేందుకు వారిని చైతన్య పరచడంతో పాటు రక్తదాతలకు కృతజ్ఞతలను తెలియజేయడం అని అన్నారు.పౌష్టికాహార లోపం ఉన్నవారికి, వ్యాధి నిరోధక శక్తి మందగించిన వారికి, ప్రమాదాలలో గాయపడిన వారికి, అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన వారికి, యుద్ధ సమయంలో క్షతగాత్రులైన సైనికులకు, ప్రసవ సమయంలో గర్భిణులకు, తలసీమియా వ్యాధి గ్రస్తులకు రక్తం అవసర పడుతుంది. అవసరానికి తగనంతగా రక్తం లభ్యత లేదు. సైన్స్ ఎంత అభివృద్ధి చెందినా రక్తం మానవ శరీరంలో మాత్రమే తయారవుతుంది. దేశ జనాభాలో యాభై శాతం మంది రక్తదానానికి అర్హులు. కానీ, ప్రతి వెయ్యి మందిలో కేవలం ఐదుగురు మాత్రమే స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వస్తున్నారు. సంపూర్ణ ఆరోగ్య వంతులైన స్త్రీ, పురుషులు 18 సంవత్సరముల నుండి 60 సంవత్సరముల వరకు రక్తదానం చేయవచ్చు కనీసబరువు 45 కిలోలు పైబడి ఉండాలి.పురుషుడైతే యేడాదిలో మూడు నుండి నాలుగు పర్యాయాలు,స్త్రీలు రెండు మార్లు రక్తదానం చేయవచ్చు. రక్తదానం చేయడం వలన ఒకరి ప్రాణాన్ని కాపాడామనే ఆత్మ సంతృప్తి కలుగుతుంది.రక్తదానం అధిక బరువు తగ్గడంలో సహాయ పడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డీవీఎన్ రాజు ( విశిష్ట అతిధి ) ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జివి.రావు, అమ్మయ్య చౌదరి, బాలన్న, శ్రీనివాసులు, మంగళంపల్లి మూర్తి, శ్రీనివాస్, కుర్రా మహేష్, బోయిన మహేష్ యాదవ్, శ్రీ చందన, ఉమా చంద్రశేఖర్, బాలాజీ, విష్ణుప్రసాద్,జిల్ మల్లేష్,రామారావు, బసవరాజు, చప్పిడి కృష్ణ , ఫహీమ్, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జూన్ 14,( ప్రజా జ్యోతి )** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ఘట్టంగా నాచారం డివిజన్ పరిధిలోని (నమీ) హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథి గా హాజరై రూ.37.5 కోట్ల వ్యయం తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, (నమీ) హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు పరిసర ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఈ అభివృద్ధి పనులు ప్రారంభం కావడం సంతోషకరశీ అని అన్నారు. చెరువును కేవలం నీటి వనరుగా కాకుండా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే ఆధునిక విహార కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. సుందరీకరణ పనులలో భాగంగా చెరువు చుట్టూ ఆధునిక వాకింగ్ ట్రాక్‌లు, సైక్లింగ్ ట్రాక్‌లు, అందమైన ల్యాండ్‌స్కేపింగ్, హరితవనాలు, సిట్టింగ్ ఏరియాలు, అలంకార లైటింగ్, పిల్లల ఆట స్థలాలు, ఫుడ్ కోర్టులు, పర్యావరణహిత సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతం నగర ప్రజలకు ఒక ప్రధాన ఆకర్షణీయ కేంద్రంగా మారనుందని తెలిపారు. అంతేకాకుండా చెరువు పరిరక్షణ, వర్షపు నీటి నిల్వ సామర్థ్యం పెంపు, భూగర్భ జలాల సంరక్షణ వంటి అంశాలకు కూడా ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని ఎమ్మెల్యే వెల్లడించారు. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత( నమీ) హెచ్ఎంటి నగర్ పరిసర ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, స్థానిక ఆస్తుల విలువలు కూడా పెరుగుతాయని చెప్పారు.ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే, ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందు కు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, అధికారులు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు చెరువు అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.“ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తాశీ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కట్టుబడి ఉన్నాం”అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

# వైభవంగా మర్రి దంపతుల 60వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

**మర్రి అరుంధతి--లక్ష్మణ్ రెడ్డి**



**అల్వాల్ జూన్14: (ప్రజా జ్యోతి)** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి తల్లిదండ్రులు గౌరవ శ్రీ మర్రి లక్ష్మణ్ రెడ్డి, శ్రీమతి అరుంధతి దంపతుల 60వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మునీరాబాద్‌లో గల ఓన్వా ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే శ్రీ కే. తారక రామారావు (కేటీఆర్), మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు హాజరై దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, మేడ్చల్ ఎమ్మెల్యే శ్రీ చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శ్రీ శంభీపూర్ రాజు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు శ్రీమతి మర్రి మమత రాజశేఖర్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, అనుశ్రేయా రెడ్డి, మర్రి ధీరేన్ రెడ్డి, ఎంఎల్ఆర్ విద్యాసంస్థల అధ్యాపకులు, సన్నిహితులు, అభిమానులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆప్యాయతలు, ఆనందోత్సాహాల నడుమ జరిగిన ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# డాక్టర్లు లేని దవాఖానా.. పేదల ప్రాణాలతో చెలగాటమా..?

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు గైర్హాజరు

జ్వరంతో వచ్చిన మహిళను ప్రైవేట్ ఆసుపత్రికి పంపిన సిబ్బంది..

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు






**మోమిన్‌పేట్ : జూన్ 14 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుర్గం చెరువు గ్రామానికి చెందిన ఓ మహిళ తీవ్రమైన చలి జ్వరంతో బాధపడుతూ వైద్యం కోసం ఆసుపత్రికి రాగా, అక్కడ డాక్టర్లు లేరని సిబ్బంది చెప్పి ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాలని సూచించినట్లు సమాచారం. దీంతో ఆమె తప్పనిసరి పరిస్థితుల్లో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాల్సి వచ్చింది. ప్రజలకు ఉచిత వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “పేదల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ దవాఖానలోనే వైద్యం అందకపోతే పేద ప్రజలు ఎక్కడికి వెళ్లాలి..? ప్రైవేట్ ఆసుపత్రుల ఖర్చులు భరించే స్థోమత లేని నిరుపేదల పరిస్థితి ఏమిటి..?” అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. “ప్రజల ఆరోగ్యంతో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు.. ప్రభుత్వ దవాఖానలు ప్రజలకు అందుబాటులో లేకపోతే వాటి అవసరం ఏమిటి..?” అంటూ మండల ప్రజలు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు.

# గోవిందపూర్‌లో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు



**మోమిన్ పేట్. జూన్ 14 ((ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ అసెంబ్లీ బీజేపీ కోఆర్డినేటర్ వడ్ల నందు ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన కృషి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవిందపూర్ గ్రామ సర్పంచ్ కృష్ణవేణి గోవింద్, బీజేపీ మోమిన్ పేట్ మండల అధ్యక్షులు ఆశి రెడ్డి, మల్రెడ్డిగూడెం సర్పంచ్ కుమారుడు విక్రమ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరగగా, గ్రామ ప్రజలు డా. అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# భారీ వర్షాలకు కృంగిన పెద్ద వాగు బ్రిడ్జి..

పరిశీలించిన చైర్ పర్సన్ రజిత వెంకటేష్



**పరిగి, జూన్ 14 (ప్రజాజ్యోతి):** పరిగి--నస్కల్ మధ్యనున్న పెద్దవాగు బ్రిడ్జి శనివారం కురిసిన భారీ వర్షాలకు కొంత మేర కృంగిపోవడంతో స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు. ఘటన స్థలాన్ని పరిగి పట్టణ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్, ఎస్పై మోహనకృష్ణలు పరిశీలించి పరిస్థితిని అంచనా వేశారు. బ్రిడ్జి వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రహదారిపై ప్రయాణించే వాహనదారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సత్వర చర్యల్లో భాగంగా జేసీబీ సహాయంతో కాలువలు తవ్వించి వర్షపు నీటిని మళ్లించే పనులు చేపట్టారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని, బ్రిడ్జి మరమ్మతు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

# ఈనెల 16,17 తేదీలలో కొత్త పెట్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర యువజన సమ్మేళనం జయప్రదం చేయండి





కాటేదాన్ లో తెలంగాణ రాష్ట్ర యువజన సమ్మేళనం వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన

సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రుద్ర కుమార్, యువజన సంఘం మండల కార్యదర్శి చైతన్య

**రాజేంద్రనగర్, జూన్ 14 (ప్రజా జ్యోతి)** సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16,17 తేదీలలో తెలంగాణ రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్, మైలర్దేవపల్లి పార్టీ కార్యకర్తలు, జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్ర కుమార్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం యువజన సంఘం మండల కార్యదర్శి చైతన్య మాట్లాడతు దేశంలో రాష్ట్రంలోని యువత నిరుద్యోగంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని, మోడీ సర్కర్ సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగలు ఇస్తామని చెప్పి 12 సంవత్సరాలు అవుతున్న దాని ఊసే లేదని విమర్శించరు. ప్రైవేటు విద్యాసంస్థలలో 25% ఉచిత విద్యను అందిస్తానని చట్టాలు ఉన్న వాటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం నాణ్యమైనవి వైద్యం ఇవ్వకుండా పేద ప్రజల రక్తం తాగుతూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు.ప్రభుత్వాలు యువత పైన సరైన ద్రుష్టి పెట్టడం అనేకమంది క్రీడాకారులు, కళాకారులు, ఆడుతూ పథకాలు సాధిస్తున్న వారిని ఏమాత్రం ప్రభుత్వాలు పట్టించుకోకుండా వారికి ప్రభుత్వ ఉద్యోగం మరియు ఉన్నతమైన స్థానం కల్పించడం లేదన్నారు.ఈ కారణంగా యువతి యువకులు డ్రగ్స్, గంజాయి, కి అలవాటు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జూన్ 16 తేదీన ఎల్బీనగర్ కొత్తపేటలో జరిగే యువ సమ్మేళననికి రాజేంద్రనగర్ మండలంలో ఉన్నటువంటి యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ,రాజ్యసభ సభ్యులు ఎ ఎ రహీమ్, హాజరౌతున్నారు.

కావున ఈ కర్యక్రమానికి యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటయ్య, స్వామి, సిఐటీయూ జిల్లా నాయకురాలు కవిత, యువకులు సాయి, దీపక్, కిరణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటేదాన్ మరియు మైలార్దేవ్ పల్లి డివిజన్ లో నూతన యువజన సంఘాల శాఖలు వేయడం జరిగింది. ఈ నూతన కమిటీ అధ్యక్షులుగా దీపక్,కార్యదర్శిగా సాయి, రాకేష్,ఉపాధ్యక్షులు సహదేవ్ , రవి, రాఘవేందర్,సహాయ కార్యదర్శిలుగా రాము, రాజేష్ కల్చరల్ ఇంచార్జ్ కిరణ్ స్పోర్ట్స్ ఇంచార్జీలుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.

# హాపిజ్ పేట్ పేట్ రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

–శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జి రవికుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి,జూన్ 14 (ప్రజాజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీ గారు 12 సంవత్సరాల సుసంపన్న పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది.12 సంవత్సరాల మోదీ పాలన లో రైల్వే వ్యవస్థలో కీలక మార్పులు వచ్చాయని,కొత్త లైన్ల నిర్మాణం, రైల్వే స్టేషన్ ల అభివృధి పనులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి...చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,2014 లో 258 కోట్లు ఉన్న రైల్వే బడ్జెట్ 5,336 కోట్లకు పెరిగిందని, తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లు అభివృధి చేస్తున్నారని, హఫీజ్ పేట్,హైటెక్ సిటీ స్టేషన్లు 80 కోట్లతో అభివృధి పనులు చేపట్టిన ఘనత కేంద్ర ప్రభుత్వానిది, మోదీ ది అని కొనియాడిన ... శ్రీనివాసరెడ్డి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. ప్రధాని మోదీ సుసంపన్న పాలన 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ ను సందర్శించి జరుగుతున్న అభివృధి పనులను పరిశీలించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 12 సంవత్సరాల మోదీ పాలన విశ్వాసం – అభివృద్ధి – ప్రజా సంక్షేమం ధ్యేయంగా 4,399 రోజులు, 1,05,576 గంటలు వికసిత్ భారత్ వైపు లక్ష్యం గా పనిచేశారన్నారు,రైల్వే బడ్జెట్ 258 కోట్లు ఉంటే ఇప్పుడు 5336 కోట్లు కేటాయించారని , అమృత్ స్టేషన్లు గా 40 రైల్వే స్టేషన్ లు అభివృద్ధి, శేరిలింగంపల్లి లో హఫీజ్ పేట్, హైటెక్ సిటీ రైల్వే స్టేషన్లు అభివృధి చేయడం చాలా మంచి విషయమని, మన తెలంగాణ రాష్ట్రంలో అనేక కొత్త లైన్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇవేకాక 1719 కిలోమీటర్ల జాతీయ రహదారులు,38,927 కోట్లతో అభివృద్ధి, 62000 వేల కోట్లతో పలు అభివృధి పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు,ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినవే అని గుర్తు చేశారు, కోవిడ్ సమయంలో 99 దేశాలకు వ్యాక్సిన్లు పంపిణీ, జీ–20 సదస్సును విజయవంతంగా నిర్వహణ,గత 12 ఏళ్లలో రూ.70 లక్షల కోట్లకు పైగా విదేశీ పెట్టుబడులు తెచ్చిన ఘనత మోదీ ది, సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా దేశ భద్రతపై రాజీపడలేదని, స్వచ్ఛ భారత్ తో శుభ్రత, ఫిట్ ఇండియా తో ఆరోగ్యం పై అవగాహన,వోకల్ ఫర్ లోకల్, ఆత్మనిర్భర్ భారత్ ద్వారా స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహమిస్తున్నారని,రోజుకు 34 కిలోమీటర్ల రహదారులు నిర్మాణం,చీనాబ్ బ్రిడ్జ్, అటల్ టన్నెల్, పంబన్ బ్రిడ్జ్ వంటి అద్భుత ప్రాజెక్టులు, 164 కి పై వందే భారత్ రైళ్లు వచ్చాయని, విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 164కు పెరిగాయని, స్టార్టప్ ఇండియా ద్వారా 2.06 లక్షల స్టార్టప్స్,120 యూనికార్న్ యూపీఐ, డిజిటల్ లావాదేవీలు 12,000 రెట్లు పెరుగుదల,మౌలిక సదుపాయాల వ్యయం రూ.2 లక్షల కోట్ల నుంచి రూ.12.2 లక్షల కోట్లకు,ఈ 12 ఏళ్లలో దేశం మారింది.ప్రపంచంలో భారత్ గౌరవం పెరిగింది. రైతు, పేద,మహిళ,యువత జీవితాల్లో మార్పు వచ్చిందని,ఇలా ఎన్నో సంక్షేమ పథకాల తో, సంస్కరణలతో,అభివృద్ధి చేస్తున్న ఘనత బిజెపి కేంద్ర ప్రభుత్వానిది,మోదీ ది,.తెలంగాణలో కూడా అదే అభివృద్ధి వేగం రావాలంటే డబుల్ ఇంజిన్ రావాలన్నారు,ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, కేశవులు,అనిల్ గౌడ్,రామరాజు,కాంచన కృష్ణ, పద్మ, జితేందర్,మహేష్ యాదవ్,మని భూషణ్, మాణిక్ రావు,రాజు శెట్టి, దుర్గాప్రసాద్, గణేష్, శ్రీనివాస్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూన్ 14,( ప్రజా జ్యోతి )** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ఘట్టంగా నాచారం డివిజన్ పరిధిలోని (ఎమీ) హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథి గా హాజరై రూ.37.5 కోట్ల వ్యయం తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, (ఎమీ) హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు పరిసర ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఈ అభివృద్ధి పనులు ప్రారంభం కావడం సంతోషకరశీ అని అన్నారు. చెరువును కేవలం నీటి వనరుగా కాకుండా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే ఆధునిక విహార కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు.

సుందరీకరణ పనులలో భాగంగా చెరువు చుట్టూ ఆధునిక వాకింగ్ ట్రాక్‌లు, సైక్లింగ్ ట్రాక్‌లు, అందమైన ల్యాండ్‌స్కేపింగ్, హరితవనాలు, సిట్టింగ్ ఏరియాలు, అలంకార లైటింగ్, పిల్లల ఆట స్థలాలు, ఫుడ్ కోర్టులు, పర్యావరణహిత సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతం నగర ప్రజలకు ఒక ప్రధాన ఆకర్షణీయ కేంద్రంగా మారనుందని తెలిపారు. అంతేకాకుండా చెరువు పరిరక్షణ, వర్షపు నీటి నిల్వ సామర్థ్యం పెంపు, భూగర్భ జలాల సంరక్షణ వంటి అంశాలకు కూడా ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని ఎమ్మెల్యే వెల్లడించారు. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత( ఎమీ) హెచ్ఎంటి నగర్ పరిసర ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, స్థానిక ఆస్తుల విలువలు కూడా పెరుగుతాయని చెప్పారు.ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే, ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందు కు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, అధికారులు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు చెరువు అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు."ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తాశీ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కట్టుబడి ఉన్నాం"అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

# మాటుగూడెంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ

అంబేద్కర్ ఆశయ సాధనకు యువత ముందుండాలని పిలుపు



**పరిగి, జూన్ 14 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పూడూర్ మండలంలోని మంచనపల్లి అనుబంధ గ్రామమైన మాటుగూడెంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి కట్టుబడి సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ సామాజిక, ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, రాజకీయ నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అతిథులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులకు మాటుగూడెం అంబేద్కర్ సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రేటా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మృత్యుంజయ స్వామి



**తాండూరు జూన్ 14 ప్రజా జ్యోతి :–** తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తాండూర్ నియోజకవర్గానికి చెందిన మృత్యుంజయ స్వామిని ఏకగ్రీవ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ టీచర్స్ అసోసియేషన్ (ట్రేటా) ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఇందులో విశ్రాంత ఉపాధ్యాయులకు ప్రభుత్వం ద్వారా రావలసిన పెన్షన్ తో పాటు ఇతర ఏ విధమైన సహాయం పొందడంలో ఇబ్బందులకు గురైతే అసోసియేషన్ అండగా ఉంటుందని చెప్పారు. ప్రస్తుతానికి ఉద్యోగంలో ఉన్న సమయంలో కంటే రిటైర్మెంట్ అనంతరమే విశ్రాంత ఉద్యోగులకు చాలా ఇబ్బందికరమైన సమస్యలు ఉంటాయని చెప్పారు. ఈ సమస్యల సాధన కోసం ట్రేటా నిరంతరం పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గం విశ్రాంత టీచర్స్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు గౌరీ శంకర్, కార్యదర్శి గాజుల బస్వరాజ్, రాష్ట్రం బాధ్యులు ముద్ద మల్లేశం తదితరులు ఉన్నారు.

# ఒక చుక్క రక్తం ఒక ప్రాణానికి కొత్త జీవితం

యువత ముందుకు రావాలి

ఎన్,ప్రవీణ్ కుమార్ సేవ స్ఫూర్తి



**బంట్వారం, జూన్ 14 (ప్రజాజ్యోతి):** ఒక చుక్క రక్తం ఒక ప్రాణానికి కొత్త జీవితం ఇస్తుందని బొప్పునారం గ్రామానికి చెందిన ఎన్, ప్రవీణ్ కుమార్ అన్నారు, ఆయన ఆదివారం వికారాబాద్ జిల్లా ఆస్పత్రిలో ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా బాలింతలకు బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,,, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఒక చుక్క రక్తం అందించడం అంటే వారి జీవితంలో కొత్త ఆశను నింపినట్టేనని, బంట్వారం మండల పరిధిలోని బొప్పునారం గ్రామానికి చెందిన ఎన్, ప్రవీణ్ కుమార్ తన సేవ భావంతో చాటి చెప్పారు, రక్తదానం చేసిన ప్రతిక్షణం ఒక ప్రాణానికి కొత్త శ్వాసనిస్తుందని, అది మాటల్లో చెప్పలేని ఆనందాన్ని ఇస్తుందని అన్నారు, యువత రక్తదానాన్ని అలవాటుగా మార్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.

# నేటి నుండి పాఠశాల పునః ప్రారంభం

–నాణ్యమైన విద్యను అందిస్తాం

–మండల విద్యాధికారి దూస రాములు



**బషీరాబాద్ జూన్ 14 ప్రజా జ్యోతి** వేసవి సెలవులు ముగియడంతో సోమవారం నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయని మండల విద్యాధికారి దూస రాములు తెలిపారు ఐదు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు గల ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై విద్యలో రాణించాలని తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను పాఠశాలకు పంపించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం అన్ని విధాలుగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఉచిత పుస్తకాలు, ఉచిత దుస్తులు. మరియు నూతనంగా బ్రేక్ఫాస్ట్ పథకం కూడా ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల విద్యాధికారి దూసరాములు అన్నారు.

# వెడ్డింగ్ ప్లానర్లకు స్వాన్ పురస్కారాలు






**హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో జరుగుతున్న వరల్డ్ ఈవెంట్స్ ఎకనామి వీక్**

**శేరిలింగంపల్లి,జూన్ 14 (ప్రజాజ్యోతి):** హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరుగుతున్న 'వరల్డ్ ఈవెంట్స్ ఎకానమీ వీక్' (డబ్ల్యుఈఈడబ్ల్యు 2026) రెండో రోజు కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి.వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వెడ్డింగ్ ప్లానర్లు, ఫొటోగ్రాఫర్లు, కళాకారులకు ప్రతిష్టాత్మక 'స్వాన్' గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ అవార్డులు ప్రదానం చేశారు. 5వ సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ (ఎస్ఐడబ్ల్యుపీసీ) ఆధ్వర్యంలో వెడ్డింగ్ రంగ సత్తాను చాటుతూ వెడ్ ఇన్ ఇండియా ఆర్ వీ రెడీ' అంశంపై పర్యాటక మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి హరి కిషోర్ సమక్షంలో ఉన్నత స్థాయి ప్యానెల్ చర్చ జరిగింది.భారతదేశాన్ని గ్లోబల్ వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ విజన్,విధానపరమైన నిర్ణయాలు, వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను ఆయన పంచుకున్నారు. వెడ్ ఇన్ ఇండియా కింద మౌలిక సదుపాయాల లభ్యత, డెస్టినేషన్ డెవలప్‌మెంట్, స్టేక్‌హోల్డర్ల సహకారం,భారతదేశ వెడ్డింగ్ టూరిజం ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడానికి ఉన్న అవకాశాలపై ఈ సెషన్‌లో ప్రధానంగా చర్చించారు.ఈ సందర్భంలో డబ్ల్యుఈఈడబ్ల్యు ఆర్గనైజింగ్ సెక్రటరీ,తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ ఏ బలరాం బాబు మాట్లాడుతూ..స్వాన్ అవార్డ్స్ తన మూడో ఎడిషన్‌ను జరుపుకుంటుందన్నారు.ఈసారి పోటీ మునుపెన్నడూ లేనంత తీవ్రంగా ఉందన్నారు. వివిధ కేటగిరీల్లో 200కు పైగా నామినేషన్లు వచ్చాయన్నారు.ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు కోసం పరిశ్రమలో ఉన్న వెడ్డింగ్ ప్లానర్లు పోటీ పడ్డారన్నారు.స్వాన్ అవార్డులను ప్రత్యేకంగా నిలిపేది దీని పారదర్శకమైన ఎంపిక ప్రక్రియ అన్నారు.రిటైర్డ్ బ్యూరోక్రాట్లు, నైపుణ్యం కలిగిన పరిశ్రమ దిగ్గజాలతో కూడిన జ్యూరీ విజేతలను ఎంపిక చేసిందన్నారు.నిష్పాక్షికత,విశ్వసనీయత కోసం ఈ మూల్యాంకన ప్రక్రియను హైకోర్టుకు చెందిన ఒక సీనియర్ కౌన్సిల్ స్వతంత్రంగా పర్యవేక్షించిందన్నారు.కొన్నేళ్లుగా స్వాన్ అవార్డులు వివాహ పరిశ్రమలో అపారమైన గౌరవాన్ని, ప్రశంసలను పొందిందన్నారు. స్వాన్ అవార్డును గెలుచుకోవడం ప్రతిభకు నిదర్శనంగా పరిగణించబడుతుందన్నారు.దీంతో ఏడాదికి ఏడాది పోటీ మరింత తీవ్రతరమవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మరో ప్రధాన ఆకర్షణగా స్వాన్ అవార్డుల ప్రదానోత్సవం నిలిచింది.భారతీయ వెడ్డింగ్ ఇండస్ట్రీ ప్రమాణాలను నిరంతరం పెంచుతున్న వెడ్డింగ్ ప్లానర్లు, కళాకారులు, ఫొటోగ్రాఫర్లు, ఫిల్మ్‌మేకర్లు, ఎంటర్‌టైనర్లు, అనుబంధ సేవా నిర్వాహకుల కృషి, ఆవిష్కరణలు, ప్రతిభను గుర్తించేందుకు ఈ అవార్డులను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది 35 విభాగాలలో దేశవ్యాప్తంగా 150 పైగా ఎంట్రీలతో అద్భుతమైన స్పందన లభించింది. ఒక స్వతంత్ర జ్యూరీ ప్యానెల్ నిర్వహించిన క్రమబద్ధమైన మూల్యాంకన ప్రక్రియ ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఈ అవార్డులను గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ కేటగిరీలలో ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ, మూసీ నదీ అభివృద్ధి సంస్థ జేఎండీ పీ గౌతమి, హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ బిజినెస్ హెడ్, డబ్ల్యుఈఈడబ్ల్యు 2026 చైర్మన్ టీజీ శ్రీకాంత్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడు, డబ్ల్యుఈఈడబ్ల్యు 2026 ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ బలరాం బాబు, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ జనరల్ సెకండరీ రవి బురా, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ కోశాధికారి తౌఫిక్ ఖాన్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ జాయింట్ సెక్రటరీ రమేష్ కే ముప్పన తదితరులు పాల్గొన్నారు.

# ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ఉపసంహరించుకోకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం.

గోలేటి చౌరస్తా నుండి సద్దుపల్లి చౌరస్తా వరకు మండుటెండలో భారీ పాదయాత్ర.

జీవో నెంబర్ 20 రద్దు చేస్తే మల్ రెడ్డి రంగారెడ్డికి క్షీరాభిషేకం.

చిన్న రావిరాల సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం సక్సెస్.




**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 14(ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బండ రావిరాల రెవెన్యూ చిన్న రావిరాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 268 లో 494 ఎకరాల్లో ఏర్పాటు చేయ తలపెట్టిన ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్ చేస్తూ చిన్న రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ 15 గ్రామాల ప్రజా ప్రతినిధులు,ప్రజలు మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్లకార్డులు చేత పట్టుకొని ఏ కోటౌన్ డంపింగ్ యార్డ్ ఉపసంహరించుకోవాలంటూ నినదిస్తూ గోలేటి చౌరస్తా నుండి మొదలుకొని చిన్న రావిరాల,బండ రావిరాల మీదుగా సద్దుపల్లి చౌరస్తా వరకు భారీ పాదయాత్ర నిర్వహించారు.అనంతరం సత్తుపల్లి చౌరస్తాలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా చిన్న రావిరాల గ్రామ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం తీసుకువచ్చిన జీవో నెంబర్ 20ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, డంపింగ్ యార్డ్ వల్ల గాలి నీరు భూగర్భ జలాలు కలుషితం అవుతాయని భవిష్యత్ తరాలకు ఇది గొడ్డలిపెట్టుగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న రావిరాల, బండ రావిరాల, పిల్లాయిపల్లి, దేశ్ముఖి, సద్దుపల్లి, తారామతి పేట్, బాచారం,గౌరెల్లి, కబాడీపల్లి,బలిజగూడ, అబ్దుల్లాపూర్, పిగ్లీపూర్, పెద్దగూడెం, జగత్ పల్లి, జూలూరు, నారాయణ గిరి గ్రామాల్లో నివసించే ప్రజల జీవితాలపై, వారి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. 268 మంది రైతులకు 20 ఏళ్ల నుండి పెండింగ్ లో ఉన్న నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు ప్రభుత్వం స్పందించి ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం బండ రావిరాల సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ 15 గ్రామాల ప్రజలు డంపింగ్ యార్డ్ వద్దు అంటూ తీర్మానం చేసి అధికారులకు ప్రజాప్రతినిధులకు అందించిన కూడా స్పందన కరువైందన్నారు. సమస్యను పరిష్కరించుకునేందుకు తాము ఐదు కిలోమీటర్లు పాదయాత్ర చేసి రోడ్లపైకి రావలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. సమస్యను పరిష్కరించకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించడానికి కూడా వెనకాడబోమని ఆయన హెచ్చరించారు. సర్పంచుల చేతి నుండి ప్రజల చేతుల్లోకి పోరాటం వెళ్లిందని, ప్రజలు గ్రామాల సర్పంచులను రాళ్లతో కొట్టే రోజులు వచ్చాయన్నారు. డంపింగ్ యార్డ్ కాకుండా అంతర్జాతీయ క్రీడా విలేజ్, స్పోర్ట్స్ విలేజ్ వంటివి ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ఓ ఆర్ ఆర్ కు 3 కిలోమీటర్ల దూరం, భద్రాచలం హైవేకు ఆనుకొని ఉన్న విలువైన భూమిలో డంపింగ్ యార్డ్ తీసుకువచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడ వద్దన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల్లోనే అంతా ఉందన్నారు. డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు అయినా, డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకున్న ఆ క్రెడిట్ మొత్తం మల్ రెడ్డి రంగారెడ్డి ఖాతాలోకి చేరుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం లేకుండా 494 ఎకరాలు ట్రాన్స్ఫర్ అయ్యే అవకాశాలు లేవన్నారు. సీఎంతో మాట్లాడి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకుంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి క్షీరాభిషేకం చేస్తామని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం కవాడిపల్లి గ్రామ సర్పంచ్ కొలను ప్రసన్న రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. గాలికి నీటికి సరిహద్దులు ఉండవని డంపింగ్ యార్డ్ వలన పరిసర గ్రామాలు తీవ్రదుర్గంధాన్ని వెదజల్లుతూ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి అన్నారు. పచ్చని పొలాలు దెబ్బతిని వ్యవసాయంపై ఆధారపడిన రైతులు రోడ్డున పడతారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకోకుంటే ప్రజల ఆగ్రహాన్ని చవిచూస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్,తాజా మండల అధ్యక్షులు పీవీ రాజ్ గౌడ్,పిల్లాయిపల్లి సర్పంచ్ పెరుమాళ్ళ మహాలక్ష్మి దానయ్య, జగత్ పల్లి ఇట్ట మోని గీత మహేష్ యాదవ్, పెద్దగూడెం సర్పంచ్ నర్సిరెడ్డి, దేశ్ముఖి సర్పంచ్ జంగయ్య యాదవ్, బండ రావిరాల మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం శ్రీధర్ రెడ్డి, కళ్లెం ధర్మారెడ్డి,గుండ్ల సతీష్ యాదవ్, దూసరి శంకర్, కన్నె భరత్ యాదవ్, గుండ్ల శివ ముదిరాజ్, కంది కంటి ప్రవీణ్, మహమ్మద్ రహీం,కవాడి పల్లి ఉపసర్పంచ్ రాసాల రాము యాదవ్, ఇరుగు సాయి, గడ్డం సందీప్, మెరుగు ప్రదీప్, కందాడి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు,పలు గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ శిక్షణ శిబిరం



అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 14 (ప్రజాజ్యోతి) ఆదివారం బోంగ్లూర్ లోని ప్రమిద కన్వెన్షన్ హాల్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ ఏజెంట్స్ శిక్షణ శిబిరం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఏజెంట్స్ నిర్వహించడం జరిగింది. సర్ కార్యక్రమంపై బీఎల్ఏలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ శిక్షణ చైర్మన్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, బిఎల్ఎఎస్ ట్రైనర్ చైతన్య కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాల్గొనగా,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కి సంబంధించిన 359 బూత్ లెవెల్ ఏజెంట్స్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు,ప్రజా ప్రతినిధులు,బ్లాక్ మండల్ డివిజన్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ జంగయ్య

డివైఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక

ఏటా క్రమం తప్పకుండా ఉద్యోగాల భర్తీ చేయాలి

నోటిఫికేషన్లు లేక నిరుద్యోగుల్లో అసంతృప్తి

యువతకు నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలి

విద్య ఉద్యోగ అవకాశాలకై డివైఎఫ్ఐ నిరంతర పోరాటం

యువత డ్రగ్స్ గంజాయి మద్యానికి దూరంగా ఉండాలి




**యాచారం, జూన్ 14 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నూతనంగా ఎన్నుకున్న మండల డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ జంగయ్య చెప్పారు. చింతపట్లలో బండి కంటి శేఖర్ నగర్ లో డివైఎఫ్ఐ మహాసభలు నిర్వహించారు. మహాసభలలో డివైఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొండ్రు భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా అల్లంపల్లి జంగయ్య, ఉపాధ్యక్షులు రమేష్, గణేష్, శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా ఉపేందర్, సైదులు, కమిటీ సభ్యులుగా జంగయ్య, రాజు, భూషణ్, అనిల్, అబ్బాస్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత లక్షలు వెచ్చించి కోచింగ్ సెంటర్లలో కాలం వెళ్లదీస్తూ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని అయినా ప్రభుత్వం ఆశించిన ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకపోవడంతో నిరుద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతుందన్నారు. పెరుగుతున్న నిరుద్యోగ యువతకు అనుగుణంగా ఏటా క్రమం తప్పకుండా ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. లేని క్రమంలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పించాలన్నారు. యువత విద్యా, ఉపాధి, అవకాశాల కోసం డివైఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. ఉద్యోగాల భర్తీ చేయకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వకపోతే నిరుద్యోగ యువతతో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. యువత సమాజ మార్పు కోసం కృషి చేయాలని డ్రగ్స్ ,గంజాయి, మద్యానికి దూరంగా ఉండి సోదర భావంతో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# శామీర్ పేట్‌లో మాస శివరాత్రి పూజలు





**శామీర్ పేట్, జూన్ 14 (ప్రజాజ్యోతి)** శామీర్ పేట్ లో మాస శివరాత్రి పూజలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట్ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేట కు చెందిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి భజన మండలి సభ్యులు అలాగే తూంకుంట కు చెందిన భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అలాగే ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలోని శివాలయాలలో మాసశివరాత్రి పూజలను నిర్వహించారు.

# గుంటి అపర్ణ నారాయణ -- కళారంగంలో విశిష్ట గుర్తింపు పొందిన ప్రతిభావంతురాలు



**అల్వాల్ జూన్ 14: (ప్రజా జ్యోతి)** గుంటి అపర్ణ నారాయణ ఎం ఎంసీఏ, ఎంఏ ఎకనామిక్స్ విద్యార్హతలను పొందినప్పటికీ, సంప్రదాయ ఉద్యోగ మార్గాన్ని ఎంచుకోవడం కంటే కళలు మరియు హస్తకళల పట్ల ఉన్న తన ఆసక్తిని వృత్తిగా మలుచుకున్నారు. అంకితభావం, కృషి మరియు నిరంతర సాధనతో కళారంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుని నేడు విశేష గుర్తింపు పొందారు. దాదాపు 13 సంవత్సరాల క్రితం ఆమె కళా ప్రయాణం పేపర్ క్విల్లింగ్తో ప్రారంభమైంది. చిన్న స్థాయి ప్రయత్నాలుగా మొదలైన ఈ ప్రయాణం క్రమంగా సిల్క్ థ్రెడ్ జ్యువెలరీ, వైర్ వీవింగ్, బీడెడ్ జ్యువెలరీ వంటి పలు హస్తకళల్లో ప్రావీణ్యం సాధించే స్థాయికి ఎదిగింది. ప్రతి కళారూపంలో నాణ్యత, సృజనాత్మకత మరియు ప్రత్యేకతను ప్రతిబింబిస్తూ ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. ప్రస్తుతం విస్తృత ఆదరణ పొందుతున్న ఫ్యాబ్రిక్ జ్యువెలరీ రంగంలో వినూత్న డిజైన్లను రూపొందిస్తూ వినియోగదారుల ప్రశంసలను అందుకుంటున్నారు. అదేవిధంగా తంజావూర్ పెయింటింగ్స్లో అత్యుత్తమ కస్టమైజ్డ్ ఆర్ట్ వర్క్స్ సృష్టించడమే కాకుండా, ఈ కళను అభ్యసించాలనుకునే వారికి శిక్షణ అందిస్తూ తమ జ్ఞానాన్ని పంచుకుంటున్నారు. అలాగే మగ్గం వర్క్స్, చీరల డిజైనింగ్ వంటి రంగాల్లో కూడా సేవలు అందిస్తూ, మహిళల నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల విస్తరణకు తోడ్పడుతున్నారు. కళ పట్ల ఉన్న నిబద్ధత, నిరంతర అభ్యాసం మరియు సృజనాత్మక దృక్పథం ఆమె విజయానికి ప్రధాన ఆధారాలుగా నిలిచాయి. గుంటి అపర్ణ నారాయణ సాధించిన ఈ ప్రగతిశీల ప్రయాణం నేటి యువతకు, ముఖ్యంగా మహిళలకు ప్రేరణగా నిలుస్తోంది. భారతీయ హస్తకళల వైభవాన్ని మరింత విస్తృత స్థాయిలో పరిచయం చేయడంతో పాటు, మరెందరికో కళా విద్యను అందించాలనే లక్ష్యంతో ఆమె తన సేవలను కొనసాగిస్తున్నారు.

# కవాడిపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 14 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని కవాడిపల్లి గ్రామంలో 2003–04 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన టెన్త్ క్లాస్ కు చెందిన విద్యార్థులు ఆదివారం కవాడి పల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చాలా సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకున్న విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తమ పాఠశాల రోజుల్లో జరిగిన మధుర సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఒకరితో ఒకరు అనుభవాలను పంచుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు సన్మాన కార్యక్రమాలు నిర్వహించడంతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన తమ పాఠశాల గురువులను గుర్తించుకోవడం ఆనందదాయకం అన్నారు. గెట్ టు గెదర్ వంటి కార్యక్రమాలు పరస్పర అనుబంధాలను బలోపేతం చేయడమే కాకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు కూడా వేదికగా నిలుస్తాయని అన్నారు. ఇలాంటి సమావేశాలు విద్యార్థుల్లో ఐక్యత పరస్పర సహకారం బాధ్యతాయుతమైన ఆలోచనలను పెంపొందిస్తాయని, పాఠశాల రోజుల స్నేహాన్ని జీవితాంతం కొనసాగించేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తరువాత మిత్రులను




ఉపాధ్యాయులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చదువుకునే రోజుల జ్ఞాపకాలు మరోసారి కళ్ళముందు మెదిలాయని, గెట్ టుగెదర్ ప్రోగ్రాం తమకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ ప్రస్తుతం అందరూ ఉద్యోగాలు వ్యాపారాలు కుటుంబ బాధ్యతలతో బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి గెట్ టుగెదర్ కార్యక్రమాలు అందరిని ఒక చోట చేర్చి అనుబంధాలను మరింత బలపరుస్తాయి అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాత విద్యార్థులకు అమూల్యమైన సలహాలు అందిస్తూ ఉద్యోగ వ్యాపార రంగాల్లో పరస్పర సహకారం పెరుగుతుందని, పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఉంటుందని, కొత్త తరానికి స్ఫూర్తినిచ్చే అనుభవాలను పంచుకునే అవకాశం కలుగుతుందని, సామాజిక సేవా కార్యక్రమాలను కలిసి పనిచేసే వేదికగా మారుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కులదీప్ కుమార్, అశోక్ కుమార్, చంద్రకాంత్, 2003–2004 టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థులు రాజేందర్ రెడ్డి, ప్రదీప్, రాము,బంగారు బాలకృష్ణ,రవి, రామకృష్ణ,రాజు,కుమార్, నవీన్,శ్రవణ్ కుమార్, ఆనంద్,మహేష్,భాస్కర్, పూర్వపు విద్యార్థినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాథ ఆడపిల్లలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమ పాఠశాల

తలకొండపల్లిలో కోట్ల రూపాయలు వెచ్చించి ఉప్పల ఆశ్రమ పాఠశాలను నిర్మాణం చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వేంకటేశ్

- ఈ నెల 18న అత్యంత ఘనంగా ప్రారంభించానున్న ఉప్పల ఆశ్రమ పాఠశాల.

- నిరుపేద విద్యార్థినిల ఉజ్వల భవిష్యత్తుకు పునాది బాటలు వేస్తున్న ఉప్పల ట్రస్ట్

గ్రామీణ నిరాశ్రయ విద్యార్థినిలకు నాణ్యమైన విద్యా,వసతిని అందించడమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం సాధనగా ఉప్పల ఆశ్రమ పాఠశాల..

- ప్రజాజ్యోతి తలకొండపల్లి ప్రత్యేక కథనం






**తలకొండపల్లి,జూన్14 (ప్రజాజ్యోతి)** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో కోట్ల రూపాయలు వెచ్చించి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని ఎక్స్ రోడ్ సమీపంలో ఉప్పల ఆశ్రమ పాఠశాలను రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పల వెంకటేష్ తమ చారిటబుల్ ట్రస్టు ద్వారా అత్యాధునిక సదుపాయాలతో కూడిన ఆశ్రమ పాఠశాలను నిర్మానం చేసి అనాథ ఆడపిల్లలు,నిరుపేద విద్యార్థినిలకు ఆశ్రమం ఇస్తూ ఈ పాఠశాలలో గ్రామీణ సాయి విద్యార్థినిలకు నాణ్యమైన విద్యను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో కూడిన ఉచిత వసతిని అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పాఠశాలలో నిరుపేద విద్యార్థినిలచే అడ్మిషన్లు ప్రారంబించారు. ఈ నెల 18న ఉప్పల ఆశ్రమ పాఠశాల ఘనంగా ప్రారంభించడానికి సర్వం సిద్ధం చేసారు.

**ఉప్పల ఆశ్రమ పాఠశాల ఉద్దేశం**

ఈ ఆశ్రమ పాఠశాలలో మెరుగైన విద్యా,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధనతో పాటు డిజిటల్ క్లాస్,సురక్షితమైన వాతావరణం మరియు సమగ్ర అభివృద్ధికి ఈ పాఠశాల ప్రాధాన్యతగా నిలుస్తుందని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తెలిపారు. తల్లిదండ్రులు లేని అనాథ ఆడపిల్లలకు,నిరాండంబరుల ఆడపిల్లలకు ఉచితంగా ఆశ్రమం ఇస్తూ హక్కున చేర్చుకుంటున్నట్లు తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్యను నిరుపేద విద్యార్థులకు అందించడమే లక్ష్యసాధనగా పేద,మధ్యతరగతి విద్యార్థులందరు ఉన్నత స్థాయిలలో నిలబడి పేదరికం జయించే లక్ష్య సాధనగా కృషి చేస్తున్నామన్నారు. ఈనెల 18న ఘనంగా ప్రముఖులచే ఉప్పల ఆశ్రమ పాఠశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉప్పల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ పాఠశాలలో డిజిటల్ విద్యా విధానం,స్మార్ట్ గదులు,ఆధునిక కంప్యూటర్ల శిక్షణ నైపుణ్యాలు అత్యంత అనుభవజ్ఞులైన ఉపాద్యాయులచే విద్యాబోధనచే పేద విద్యార్థులకు విద్యాభ్యాసం అందించనున్నట్లు కొనియాడారు

**కల్వకుర్తి వ్యాప్తంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఉచిత సేవలు,ఆయన ప్రయాణం**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రములోని నిరుపేద కుటుంబంలో ఉప్పల సుగుణమ్మబాలయ్య దంపతుల కుమారుడు తలకొండపల్లి గ్రామంలో ఉప్పల వేంకటేశ్ జన్మించి అంచెలంచెలుగా ఎదుగుతూ గ్రామంలో మొదలైన ఆయన జీవితం అత్యంత నిరుపేద ఘట్టం ఉప సర్పంచిగా మొదలైన ఆయన జీవిత ప్రయాణంలో తను సంపాదనలో కొంత భాగం నిరుపేదలకు సహాయం చేస్తూ వస్తున్నారు. తదనంతరం తలకొండపల్లి జెడ్పిటిసిగా 2018లో రాష్టంలో అత్యంత




మెజారిటీతో గెలుపొందినాడు. తలకొండపల్లి అభివృద్ధి ప్రదాన్యతో పాటు జిల్లా బడిలో అయన ప్రశ్నల వర్షంతో తలకొండపల్లి మండలానికి ప్రత్యేక నిధులు సమకూర్చడంతో అభివృద్ధికి బాటలు వేసేవారు. అనంతరం ఇలా వారి కుటుంబం సభ్యులతో కలిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించారు. అ ట్రస్ట్‌లో వారి సతిమని ఉప్పల మంజుల,వారి కుమారులు డాక్టర్లు ఉప్పల అఖిల్,ఉప్పల అనిల్ తో పాటు మరికొందరు ట్రస్ట్ సభ్యులుగా కొనసాగుతున్నారు. తలకొండపల్లిలో మొదలైన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు నియోజకవర్గ తారస్థాయి ప్రజల్లో చేరి ప్రజల గుండెల్లో అభిమానం సంపాదించుకుంటున్నాయి. ట్రస్ట్ ద్వారా ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం,వేలాదిమంది విద్యార్థులను చదివిస్తున్నారు. తలకొండపల్లి మండలానికి పేదలకు రూ.25లక్షలతో ఉచిత అంబులెన్స్ సౌకర్యం ట్రస్ట్ ద్వారా కల్పించారు. తమ ట్రస్ట్ ద్వారా లక్షలు వెచ్చించి అమ్మపాద పూజ–ఆశీర్వచన కార్యక్రమాల ద్వారా సంస్కృతి సాంప్రదాయాలను ప్రజలతో పాటు చిన్నారులలో నెలకొల్పారు. నియోజకవర్గంలో అందిస్తున్నా సేవల ద్వారా ఉప్పల వేంకటేశ్ రాష్ట్ర స్థాయి ప్రశంసలందుకుంటున్నారు. కరోనా విపత్కర సమయంలో తన కుమారులు డాక్టర్ ఉప్పల అఖిల్,అనిల్ కలిసి 17వేల కరోనా కిట్లను రాష్ట్ర మెడికల్ సంస్థ గుర్తింపు పొందిన వారిచే ఉచితంగా పేదలకు ప్రధానం చేసారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రూ.1కోటి రూపాయలతో క్రీడా దుస్తులు పంపిణీకి శ్రీకారం చుట్టారు. తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలను దాదాపు 6,000 మంది పైచిలుకు విద్యార్థులను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదివిస్తున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి కుటుంబంలో మరణించిన వారి దహన సంస్కారాలకు దాదాపు ఇప్పటికీ దాదాపు 5నుండి6వేల మంది మరణాలకు ఆయన తక్షణ సహాయంగా రూ.3వేల రూపాయలు ఇచ్చారు.

**గ్రామీణ స్థాయి విద్యార్థులకు హైదరాబాదులో ఉచిత ఎస్ఐ,కానిస్టేబుల్ ఉచిత శిక్షణ**

కల్వకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉచిత శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి ఎస్ఐ,కానిస్టేబుల్ తదితర ఉపాధి కల్పనకు ఉప్పల వెంకటేష్ తమ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తు వస్తున్నారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు పట్ల రాష్ట్రస్థాయి ప్రశంసలు,ఉత్తమ సేవా అవార్డులు అందుకుంటున్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులుగా ఉప్పల వేంకటేష్ కొనసాగుతూ ఆయన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలను నియోజకవర్గ పరిధిలో అందిస్తున్నారు.

# కొత్తూరు మండల్ ఉప సర్పంచ్ సంఘం అధ్యక్షుడిగా మీసాల ఆరోగ్యం

ఉప సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షుడిగా సున్నాల గణేష్

షాద్ నగర్ నియోజకవర్గం ఉప సర్పంచ్ల ఫోరం సభ్యుడుగా రాములు గౌడ్






**కొత్తూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీలోని పాపిరస్ పోర్ట్ రిసార్ట్ లో నూతన కొత్తూరు మండల ఉపసర్పంచ్ సంఘం అధ్యక్షుడిగా మీసాల ఆరోగ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తూరు మండల ఉపసర్పంచ్ ల కొత్త కార్యవర్గాన్ని ఫరూక్ నగర్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముక్కు పోగుల ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం సభ్యుడు మల్కయ్య గారి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కొత్తూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా మీసాల ఆరోగ్యం,ఉపాధ్యక్షుడిగా సున్నాల గణేష్,గౌరవ అధ్యక్షుడిగా గోనెల అండాలు రాజు,షాద్ నగర్ నియోజకవర్గం ఉప సర్పంచ్ల ఫోరం సభ్యుడుగా రాములు గౌడ్,ప్రధాన సలహాదారుడు మామిడి శంతన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా రమావత్ శంకర్ నాయక్, కోశాధికారిగా ఈటమోని వెంకటమ్మ,ప్రచార కార్యదర్శిగా కేతావత్ స్వప్న రామదాసు,కార్యనిర్వాహణ కార్యదర్శి హనుమంతు నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం మాట్లాడుతూ.. ఉప సర్పంచ్ల హక్కుల సాధనకు నిర్విరామంగా పోరాటం చేస్తానని ఆయన చెప్పారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని ఉప సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని,అందరికీ సహాయ సహకారాలు అందిస్తూ,ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

# డైమండ్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్

మర్రి లక్ష్మణ్ రెడ్డి -- అరుంధతి రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు



**బోయిన్ పల్లి, జూన్ 14.(ప్రజా జ్యోతి):** మేడ్చల్ మునిరాబాద్‌లోని ఒన్వా కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించిన మర్రి లక్ష్మణ్ రెడ్డి, మర్రి అరుంధతి రెడ్డి దంపతుల 60వ వివాహ వార్షికోత్సవ (డైమండ్ జూబ్లీ) వేడుకల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరు దశాబ్దాల సుదీర్ఘ దాంపత్య జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న మర్రి లక్ష్మణ్ రెడ్డి -- అరుంధతి రెడ్డి దంపతులకు ముద్దం నర్సింహ యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదర్శ దంపతులైన వారు మరింత ఆయురారోగ్యాలతో, ఆనందంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుర్రి యాదగిరి, పోచయ్య, మోహన్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోకాపేట పోచమ్మ టెంపుల్ దగ్గర రోడ్డు కబ్జా

33 ఫీట్ల నక్ష రోడ్డు ను 15 ఫీట్లు ఆక్రమించి కడీలు పాతిన వైనం

రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు

రోడ్డు కబ్జా చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్





**రాజేంద్రనగర్, జూన్ 14 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండల పరిధిలోని కోకాపేట గ్రామ శివారులోని పోచమ్మ ఆలయం దగ్గర కొందరు వ్యక్తులు రోడ్డును ఆక్రమించారు. తమదే రోడ్డు స్థలం అంటూ రహదారికి అడ్డంగా కడీలు పాతారు. గతంలో గ్రామపంచాయతీ నక్ష ఆధారంగా ఇక్కడ 33 ఫీట్ల ప్రధాన రహదారి ఉన్నది అది కాదని ఓ వ్యక్తి రోడ్డు వెంబడి 50 ఫీట్ల పొడవున 15 ఫీట్ల రోడ్డు స్థలంలో రోడ్డుకు అడ్డంగా ఖడీలు పాతి ఆయా కాలనీ వాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కోకాపేట గ్రామస్తులు వాపోయారు. ఫోనిక్స్ స్కూల్ నుండి గ్రీన్ యాడ్ వరకు ఉన్న ఈ నక్ష రోడ్డును కబ్జా చేయడం ఇంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డు వెంబడి కోకా పేటకు చెందిన 200 ఇండ్లు . గ్రీన్ స్పేస్ అపార్ట్మెంట్ కి చెందిన దాదాపు 50 విల్లా లో నివాసం ఉంటున్నారు, ఈ రోడ్డు వెంబడి ప్రతిరోజు రాకపోకలు సాగిస్తుంటారు. 33 ఫీట్ల రోడ్డును కబ్జా చేయడంతో పోచమ్మ ఆలయం దగ్గర రోడ్డు ఇరుకు గా మారి ఎంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయా కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గండిపేట మండల రెవిన్యూ అధికారులు, జిహెచ్ఎంసి నార్సింగి డిప్యూటీ కమిషనర్ కార్యాలయ అధికారులు స్పందించి గతంలో ఉన్న నక్ష రోడ్డు ఆధారంగా రోడ్డును వేసి కబ్జా కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోకా పేట గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాబందుల్లా పీక్కుతింటున్నారు

**సింగరేణిలో మెడికల్‌బోర్డు ఎందుకు పెట్టలే?**
**అనునాయులకు కట్టబెట్టేందుకే సైట్‌విజట్ సర్టిఫికెట్**
**ఎక్సెస్ టెండర్లపై సీబీఐ విచారణ చేపట్టాలి**
**భట్టి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపాటు**



**మంచిర్యాల** : సింగరేణి సంస్థను కాంగ్రెస్ పెద్దలు రాబందుల్లా పీక్కుతింటున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. మంచిర్యాలలో ఆదివారం మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ ప్రాంతాన్ని సందర్శించిన సమయంలో బీఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి హరీశ్‌రావు, టీబీజీకేఎస్‌పై ఇష్టారీతిన మాట్లాడారని, అవన్నీ అబద్ధాలేనని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై పనిచేస్తున్నాయని అనడం సిగ్గుచేటన్నారు. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కుమ్మక్కై సింగరేణిని నాశనం చేస్తున్నాయని విమర్శించారు. గతంలో బొగ్గుబ్లాకులు సింగరేణికే దక్కాలనే ఉద్దేశంతో టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ ఎవ్వరినీ పనిచేయనీయబోమని తేల్చిచెప్పిన నాయకుడు కేసీఆర్ అని గుర్తుచేశారు. డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెట్టాపట్టాలేసుకొని తిరుగుతూ సింగరేణిలో టెండర్లను పిలిచారని విమర్శించారు. సింగరేణిలో జరుగుతున్న అనేక కుంభకోణాలను కార్మిక క్షేత్రాలకు వచ్చి బయటపెడుతున్నందుకే మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు చేస్తున్నారని ఆయన తప్పుబట్టారు. నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డును నిర్వహిస్తామని చెప్పి, రెండున్నరేండ్లయినా పెట్టకపోవడమేమిటని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ కార్మిక క్షేత్రంలోకి వస్తే ఆ భయానికే 335 మందికి నియామకపత్రాలు ఇచ్చారని, రెండేళ్లుగా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ పత్రాలు ఇచ్చేందుకు నలుగురైదుగురు మంత్రులు వచ్చారని, ఇదేదో ఘనకార్యమైనట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో వేలాదిమందికి ఇచ్చామని, తాము ఏనాడూ ప్రగల్భాలకు పోలేదని గుర్తుచేశారు. మెడికల్ బోర్డు పెట్టకపోగా, గతంలో చేపట్టిన 13వేల పైచిలుకు నియామకాలపై విజిలెన్స్ ఎంక్వైరీ చేస్తామని విక్రమార్క అనడం దారుణమన్నారు. ఇలా మాట్లాడిన ఆయనకు కార్మికుల ఎదుట నిలబడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. సైట్‌విజిట్ సర్టిఫికెట్ ఎందుకు పెట్టారో చెప్పాలని, బంధువులకు, అనునాయులకు, తమకు సంబంధించిన వారికి పనులు కట్టబెట్టేందుకే ఆ ఆప్షన్ పెట్టారని విమర్శించారు. సీఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన శోధ కన్‌స్ట్రక్షన్ 13 శాతం ఎక్సెస్ టెండర్ వేసిందని, ఆర్జీ ఓసీ–2లో 5 శాతం, ఎస్సార్పీఓసీ–2లో 8 శాతం, మణుగూరు ఓసీలో 10 శాతం, కేడీకే–3లో 8 శాతం ఎక్సెస్ టెండర్లు వేశారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 2023లో జరిగిన ఓసీ టెండర్లలో 22 శాతం లెస్ టెండర్లు పడ్డాయని గుర్తుచేశారు. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో 1400 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రపోస్ చేశారని, దానికి డీపీఆర్ గానీ, అక్కడి ప్రభుత్వంతో కొనుగోలు ఒప్పందం గానీ లేదని, పాకిస్తాన్ బార్డర్‌లో పనికిరాని స్థలం ఇస్తే పర్సెంటేజీలు ఇచ్చి కాంట్రాక్టర్లను బతికించేందుకే ఈ పనిచేశారని విమర్శించారు. సింగరేణి లాభాల వాటాను 16 నుంచి 32 శాతం కార్మికులకు పంచిన ఘనత కేసీఆర్‌ది అని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వం 2023–24లో లాభా ల వాటా రూ.4,710 కోట్లు వస్తే 33 శాతం ప్రకటించి, రూ.2,289 కోట్లు పంచారని, ఇది మోసం కాదా అని ప్రశ్నించారు. 2024–25లో రూ.6,394 కోట్ల లాభాలు వస్తే 34 శాతం వాటా ఇస్తామని ప్రకటించి, కేవలం రూ.2,360 కోట్లు పంచారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఇంతకంటే అన్యా యం, అక్రమం ఎక్కడైనా ఉంటుందా అని అన్నారు. మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ అనేది కార్మికుల హక్కు అని భట్టి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, మరి రెండున్నరేండ్లుగా ఏం చేశారని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల విషయంలో కమిటీ వేస్తామని అనడం సిగ్గుచేటన్నారు. మాయమాటలు చెప్పడం కాంగ్రెస్ నాయకులకు అలవాటేనని, కార్మికులకు అన్ని విషయాలూ తెలుసునని, తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

**బకాయి విక్రమార్కగా పిలవాలి..**
**–నడిపెల్లి దివాకర్‌రావు**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయడం లేదని, రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విషయాల్లో బకాయిపడ్డదని, ఆర్థిక మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్కను ఇకనుంచి బకాయి విక్రమార్కగా పిలవాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లకు వేలకోట్లు, కాలేజీలకు వందల కోట్లు బకాయిలుపడ్డారని ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి మంచిర్యాలకు వచ్చిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పీఎస్సార్‌ను ఆదర్శంగా తీసుకోవాలనడం విడ్డూరంగా ఉందన్నారు. అనేక అక్రమాలు, అరాచకాలు, బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్న ఆయనను ఆదర్శంగా తీసుకోవాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన పనులను తామే చేసినట్లు చెప్పకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

**బ్యాంకులతో చేసుకున్న ఒప్పందమే..**
**-- మిర్యాల రాజిరెడ్డి**

సింగరేణిలో టీబీజీకేఎస్ గుర్తింపు యూనియన్‌గా ఉన్న సమయంలో ఎస్సార్పీ–3లో జరిగిన ప్రమాదంలో నలుగురు కార్మికులు మృతిచెందారని, వారికి ప్రమాద బీమా అమలు చేసినట్లు అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. బ్యాంకులతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా వారి కుటుంబాలకు రూ.40 లక్షల బీమా అందిందన్నారు. ఓసీ–2లో జరిగిన ప్రమాదంలో కార్మికుడు మృతి చెందితే రూ.కోటి పరిహారం ఇచ్చినట్లు, వాస్తవానికి ఈ ఒప్పందం బ్యాంకులతో సింగరేణి సంస్థ చేసుకున్నదని, దీనిని కాంగ్రెస్ మంత్రులు తామే ఇప్పించామని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల బోనస్ కూడా టీబీజీకేఎస్ హయాంలో చేసుకున్నదేనని, అయితే ఇంప్లిమెంట్ మాత్రం ఈ ప్రభుత్వ హయాంలో అవుతుందన్నదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016లో కార్మికుల పిల్లలు ఉద్యోగంలో చేరేందుకు 35 నుంచి 40 ఏండ్లకు పరిమితి పెంచారని, ఇవన్నీ మరిచి తామే చేసినట్లు ఆ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కొమురయ్య, పెట్టెం లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, గోగుల రవీందర్‌రెడ్డి, గాదె సత్యం పాల్గొన్నారు.

# విప్.. ఒక్క హామైనా నెరవేర్చారా..?

**30 నెలల్లో ఒక్క పనైనా పూర్తి చేశారా..**
**మీ స్వగ్రామంలో దవాఖాననే పూర్తి కాలేదు**
**రాజన్న వైభవాన్ని తగ్గించేలా పనులు నడుస్తున్నయ్**
**ఇంకా కేంద్రాల్లోనే వడ్ల కుప్పలు ఉన్నయ్**
**ఆది శ్రీనివాస్‌పై బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ధ్వజం**



**వేములవాడ** : ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ అధికారంలోకి వచ్చేందుకు అడ్డగోలు హామీలు ఇచ్చారని, అందులో ఏ ఒక్కటైనా నెరవేర్చారా..? అని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రశ్నించారు. ఒకో పథకాన్ని పకకు నెట్టుతూ అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధిపై నియోజకవర్గ ప్రజలను మసిపూసి మారేడుకాయ చేస్తున్నారని, కనీసం ఆయన స్వగ్రామం రుద్రంగిలోనే 30 పడకల దవాఖాన నిర్మాణ పనులు ఇంకా పూర్తి చేయలేకపోయారని, రెండు నెలల నుంచి మొత్తానికే ఆగిపోయాయని విమర్శించారు. వేములవాడ పట్టణంలోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చల్మెడ మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో శనివారం వేములవాడలో నిర్వహించిన కార్యకర్తల సమ్మేళనం విజయవంతమైందని హర్షం వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళన మొదలైందన్నారు. అభివృద్ధిపై జీవన్‌రెడ్డి వాస్తవాలు మాట్లాడితే ఆది శ్రీనివాస్ జీర్ణించుకోలేకపోయాడని, గంటల వ్యవధిలో ప్రెస్‌మీట్ పెట్టడమే అందుకు నిదర్శనమన్నారు. అసలు ప్రాజెక్టులపై ఆయనక అవగాహన ఉన్నదా..? అని ఎద్దేవా చేశారు. 30 నెలల్లో ఏ ఒక పని కూడా పూర్తి చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. వేములవాడ నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని ఊకదంపుడు మాటలు మాట్లాడడమే తప్ప చేసిందేమీ లేదన్నారు. యాదాద్రి తరహాలో వేములవాడ రాజన్న ఆలయాన్ని నిర్మిస్తామని మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్, ఒకసారి యాదాద్రి వెళ్లి చూసి వస్తే బాగుంటుందని హితవు పలికారు. ప్రస్తుతం రాజన్న సన్నిధిలో విస్తరణ పనులు వైభవాన్ని తగ్గించేలా నడుస్తున్నాయని విమర్శించారు. రాతి కట్టడాలతో కాకుండా సిమెంట్, కంకర, స్టీల్‌తో నిర్మాణాలు చేపట్టడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని చెప్పారు. బద్దిపోచమ్మ ఆలయ విస్తరణకు స్థలం సేకరించి నిధులు మంజూరు చేసినా పనులు మాత్రం నత్తనడక సాగుతున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రారంభమై నడిచిన పనులనే 30 నెలలుగా కొనసాగిస్తూ అభివృద్ధి చేస్తున్నామంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంకా కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నదని, ఆయన స్వగ్రామంలో ఇప్పటికీ కొనుగోళ్ల కోసం చూస్తున్నారని వాపోయారు. 114 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఎప్పటిలోగా లబ్ధిదారులకు ఇస్తారో తెలుపాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు కూడా స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిన ఘనత మీది కాదా..? అని ప్రశ్నించారు. కంటెంట్ లేకుండా మేధావిలా మాట్లాడుతున్నానని కవర్ చేస్తున్న ఆయన, మంత్రి పదవి కోసమే ఆరాటం అన్నట్టుగా ఉందని విమర్శించారు. ఆయనకు మంత్రి పదవి వస్తే ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్వాగతిస్తామని, కానీ, ఆ పదవి కోసమే ప్రజలను మోసం చేసేలా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, కందుల క్రాంతి కుమార్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, కొండ కనుకయ్య, నీలం శేఖర్, అంజద్ పాషా, మంత సందీప్, సుంకపాక రాజు, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాంబాబు, పెద్ది రాజు, పోతు అనిల్ కుమార్, సంజీవ్, హనుమంతు, ప్రేమ్ చారి, అసద్, లింగం రాకేశ్, హరీశ్, గోపి, సంతోష్, రావికంటి సాయి, సింగం ప్రసాద్, జీవన్ గౌడ్, నవీన్, శివరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఫోర్జరీ కేసులో నలుగురు అరెస్ట్

**మెట్‌పల్లి** : మెట్‌పల్లి తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకిలీ ముద్రలతో తప్పుడు పత్రాలు సృష్టించిన కేసులో రాజుల దేవీ నర్సయ్య, కలికోట వేణు, లోలపు గణేశ్, పాకాల రాకేశ్‌ను మెట్‌పల్లి పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను సీఐ సురేశ్‌కుమార్ వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణంలోని ఐదో వార్డు (ఆరపేట) శివారులోని సర్వే నంబర్ 191లోని ఎనిమిది గుంటల భూమికి నకిలీ ఆబాది సర్టిఫికెట్ తయారు చేసి భూమి రిజిస్ట్రేషన్ చేసినట్టు గత నెలలో తహసీల్దార్ నీతా గుర్తించారు. ఆ తర్వాత ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆరుగురు కలిసి తప్పుడు పత్రాలు సృష్టించినట్టు ధ్రువీకరించారు. నిందితుల వద్ద నుంచి కంప్యూటర్ పరికరాలు, రబ్బరు స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. కాగా, కేసులో నలుగురిని అరెస్టు చేశారు. బెజ్జారపు మధుసూదన్, అంగారి శంకర్ పరారీలో ఉండగా, త్వరలోనే వీరిని పట్టుకుంటామని సీఐ




వెల్లడించారు. సమావేశంలో ఎస్ఐ కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## షాదీముబారక్ లబ్దిదారుల ఎంపికలో భారీ స్కామ్

**21 లక్షలు కొట్టేసిన ముఠా**
**రెవెన్యూ ఇన్స్పెక్టర్ తోపాటు మరో ఐదు మంది నిందితులు అరెస్ట్**
**నిందితుల నుండి 21 లక్షల విలువచేసే 21 చెక్కులు, లాప్ టాప్, ప్రింటర్,6 సెల్ ఫోన్లు, నకిలీ ధ్రువపత్రాలు స్వాధీనం**
**నిందితులను రిమాండ్ కు తరలించిన అత్తాపూర్ పోలీసులు**



**రాజేంద్రనగర్, జూన్ 14 (ప్రజా జ్యోతి)** నకిలీ పత్రాలు సృష్టించి షాదీముబారక్ పథకానికి అనర్హులను లబ్దిదారులుగా ఎంపిక చేసి రూ. 21 లక్షలు మోసం చేసిన ముఠాను అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అత్తాపూర్ సీఐ నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం బండ్లగూడ తహశీల్దార్ కార్యాలయంలో స్పెషల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ కిరణ్ తో కలిసి మరో ఐదుగురు హసన్ నగర్ కు చెందిన మహమ్మద్ ఇత్తమాదుల్ హక్, చంద్రయన్ గుట్టకు చెందిన మహమ్మద్ అక్బర్, హసన్ నగర్ కు చెందిన సయ్యద్ ముషరఫుద్దీన్, మహమ్మద్ సర్ఫరాజ్ , మమ్మద్ జఫర్ లు ముఠాగా ఏర్పడ్డారు. మహమ్మద్ ఇత్తమాదుల్ హక్ నివాసంలో పెయింట్, అడాబ్ ఫోటో షాప్ సాఫ్ట్వేర్ ను ఉపయోగించి వధువు, వరుడిల ఫోటోలు, ఆధార్ వివరాలు, వివావా దృవపత్రాలను నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి స్పెషల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ కిరణ్ కు అందజేసేవారు. ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండానే కమిషన్కు కక్కుర్తిపడి అశోక్ కిరణ్ అప్రూవల్ చేసేవాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి లాప్ టాప్, సీపీయూ, ఫింగర్ ప్రింట్తో కూడిన మానిటర్, ఆరు మొబైల్ ఫోన్లు, షాదీముబారక్ పథకానికి సంబంధించిన నకిలీ దరఖాస్తులు, వాటికి జతచేసిన ఐడీ ప్రూఫ్లు, రూ.21 లక్షలు విలువ చేసే 21 చెక్కులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ది చే రుస్తామని చెప్పి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సీఐ నాగేశ్వరరావు తెలిపారు.

## లేబర్ అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

**--ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**
**భవన నిర్మాణ కార్మికులకు శంషాబాద్ లో లేబర్ గుర్తింపు కార్డుల పంపిణీ**
**ఏఐటీయూసీ నాయకులు పానుగంటి పర్వతాలు, నర్రగిరి**





రాజేంద్రనగర్, జూన్ 14 (ప్రజా జ్యోతి) లేబర్ అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రాగిరి డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం లేబర్ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు నర్రాగిరి కృషితో మంజూరైన గుర్తింపు కార్డులను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు నర్రాగిరి చేతుల మీదుగా కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు, నర్రాగిరి మాట్లాడుతూ లేబర్ అడ్డాల వద్ద కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించే వరకు ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్మికుల కోసం ప్రభుత్వం ఐదు రూపాయలకే మధ్యాహ్న భోజనం పథకాన్ని లేబర్ అడ్డాల వద్ద అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇంకా గుర్తింపు కార్డులు పొందని భవన నిర్మాణ కార్మికులు వెంటనే నమోదు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిలకరాజు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధికి కృషిచేద్దాం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార

**శ్రీరాంపూర్** : సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార డైరెక్టర్లు, అధికారులకు పిలుపునిచ్చా రు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్లు, అధికారులతో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్, సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి, కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు, డీసీపీ భాసర్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఓపెన్ కాస్ట్‌ను సందర్శించి, రక్షణ పద్ధతులు, బొగ్గు నాణ్యత, ఉత్పత్తి ఉత్పాదకత, నిల్వ, రవాణా వంటి అంశాలతోపాటు, గ్రేడ్ 10, 11 బొగ్గు ఉత్పత్తి, నిల్వ ప్రదేశాలు, రికార్డులు పరిశీలించినట్లు వెల్లడించారు. కార్మికుల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం అధునాతన వైద్య పరికరాలు, నూతన వైద్య విధానాల ద్వారా సేవలు అందించనున్నట్లు తెలిపారు. డైరెక్టర్లు గౌతమ్ పోట్రూ, ఎల్వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమల్‌రావు, బీ వెంకన్న, జీఎం శ్రీనివాస్,

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com